ప్రజాశక్తి
శుక్రవారం 20 డిసెంబర్ 2024
8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

రైతు గోడు వినేనా?

- కొనసాగుతున్న రైస్‌మిల్లర్ల దోపిడి
- వర్షం నేపథ్యంలో డ్రయర్ రైస్ మిల్లుల కొరత
- నేడు కృష్ణాజిల్లాలో సిఎం చంద్రబాబు పర్యటన

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం అమ్మకాలకు రైతులు అష్టకష్టాలు పడాల్సి వస్తోంది. అల్పపీడన ప్రభావంతో ఆకాశం మేఘావృతం కావడంతో ఎప్పుడు వర్షం పడుతోందనని రైతులు ఆందోళన చెందుతున్నారు. దీన్ని ఆసరా చేసుకుని రైస్ మిల్లర్లు రైతులను నిలువు దోపిడి చేస్తున్నారు. బస్తా ధాన్యానికి రూ.240 నుంచి రూ.500 వరకు కోత పెడుతున్నారు. మిల్లర్లతో లాలూచీపడిన కొందరు రైతు సేవా కేంద్రం (ఆర్‌ఎస్‌కె) సిబ్బంది ఈ దోపిడికి తోడ్పాటు అందిస్తున్నారు. మరోపక్క యంత్రాలతో నూర్చి ఆరబెట్టే అవకాశం లేక రైతులు ధాన్యాన్ని హడావుడిగా రైస్ మిల్లులకు తరలించాల్సి వస్తోంది. రోజువారీ వచ్చే ఉత్పత్తులకు అనుగుణంగా డ్రయర్ రైస్ మిల్లుల సామర్థ్యం లేకపోవడం సమస్యగా మారింది. పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెళ్ల మనోహర్ క్షేత్రస్థాయిలో పర్యటించినా సమస్య మాత్రం పరిష్కారం అవ్వలేదు. శుక్రవారం జిల్లాలో పర్యటించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తారని రైతులు ఆశిస్తున్నారు.

తేమ శాతం పేరుతో దోపిడి

కంకిపాడు మండలం పునాదిపాడు కుక్కల ఉమాశంకర్ 3.60 ఎకరాల్లో ఎంటియు 1318 సాగు చేశారు. 17 శాతం తేమపై (మిగతా 2లో)

సిఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం కంకిపాడు, పెనమలూరు మండలాల్లో పర్యటించనున్నారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసము నుంచి హెలికాప్టర్లో బయలుదేరి ఉదయం 10:55 గంటలకు పెనమలూరు మండలంలోని గంగూరు చేరుకుంటారు. అక్కడ నుండి రోడ్డు మార్గాన గంగూరు రైతు సేవ కేంద్రం, అదేవిధంగా శ్రీ వెంకటాద్రి రైస్ మిల్ కు చేరుకుని ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించడంతో పాటు రైతులతో ముఖాముఖి మాట్లాడతారు. అనంతరం మధ్యాహ్నం 1:40 గంటలకు కంకిపాడు మండలం ఈడుపుగల్లు గ్రామంలోని అంగనవాడి కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొంటారు. సిఎం పర్యటన నేపథ్యంలో పకడ్బందీ (మిగతా 2లో)



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ బాలాజీ

గన్నవరంలో చిరుత కలకలం

- అడవిపందుల కోసం పన్నిన ఉచ్చులో చిక్కి మృతి
- మెట్లపల్లి పరిసర ప్రాంతాల్లో భయాందోళనలు

ప్రజాశక్తి-గన్నవరం

కృష్ణాజిల్లా గన్నవరం మండలంలో చిరుతపులి మృతి కలకలం రేపింది. మెట్లపల్లిలో గ్రామానికి చెందిన రైతు తన పంట పొలాన్ని అడవి పందుల నుంచి రక్షించుకునేందుకు ఉచ్చును ఏర్పాటు చేశాడు. ప్రమాదవశాత్తు ఆ ఉచ్చులో చిక్కుకుని చిరుత పులి మరణించింది. గురువారం ఉదయాన్నే రైతు పొలానికి వెళ్లి చూడగా ఉచ్చులో చిక్కి మృతిచెందిన చిరుత పులి అక్కడ కనిపించింది. ఇది చూసిన రైతులు, స్థానిక ప్రజలు భయాందోళనకు గురయ్యారు. దీంతో మెట్లపల్లి చుట్టుపక్కల ప్రాంతంలో చిరుత పులులు సంచరిస్తున్నాయని ప్రజలు భావిస్తున్నారు. మెట్లపల్లి గ్రామానికి చెందిన రైతు నవీన్ అడవి పందుల చెర నుంచి తన జామ తోటను రక్షించుకునేందుకు ఉచ్చును ఏర్పాటు చేశాడు. ఆ ఉచ్చులో అడవి పందులకు బదులు చిరుత పులి చిక్కుకుంది. ఉచ్చు బలంగా బిగుసుకోవడంతో ఆ పులి మృతిచెందింది. ఉదయాన్నే ఆ రైతు పొలానికి వెళ్లి చూడగా ఉచ్చులో చిక్కి మతి చెందిన చిరుత పులి కనిపించింది. దీంతో ఆ రైతు అవాక్కయ్యాడు. సమాచారం చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపించడంతో స్థానికులు, ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఉచ్చులో పడి పులి మరణించిందంటే.. ఇంకా ఈ ప్రాంతంలో చిరుత పులులు ఉన్నాయేమోనని, అవి ఈ ప్రాంతాల్లోనే సంచరిస్తున్నాయని తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు (మిగతా 2లో)



చిరుతను పరిశీలిస్తున్న ఎస్ఐ సురేష్

కొండపల్లి ఖిల్లా అభివృద్ధికి చర్యలు

- పర్యాటకులను ఆకర్షించేలా సాంస్కృతిక కార్యక్రమాలు
- ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మిశ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

ఎన్‌టిఆర్ జిల్లాలో ఎంతో చరిత్ర ఉన్న కొండపల్లి ఖిల్లా ఔన్నత్యాన్ని భావితరాలకు చాటి చెప్పడంతో పాటు పర్యాటకులను ఆకర్షించేలా సాంస్కృతిక, పురావస్తు, మ్యూజియం, టూరిజం శాఖల సమన్వయంతో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మిశ తెలిపారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని కొండపల్లి ఖిల్లాను అభివృద్ధి చేసేందుకు గురువారం ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరి జి.వాణి మోహన్, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2019లో కొండపల్లి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించినట్లు తెలిపారు. కొండపల్లి కోట చరిత్ర సజీవంగా నిలిపే విధంగా మరమ్మతులు నిర్వహిస్తామన్నారు. ఖిల్లాలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో ఫొటోను యాప్ ద్వారా అండ్రాయిడ్ ఫోన్‌లో స్కాన్ చేసుకుని ఆ చిత్రం విశిష్టతను తెలుసుకునేలా ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కొండపల్లి ఫోర్టులో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేలా ఆలోచన చేస్తున్నామన్నారు. వాణిమోహన్ మాట్లాడుతూ దాదాపు పదో శతాబ్ద కాలం నుండి స్వాతంత్ర్యం సిద్ధించే వరకు అనేక మంది రాజులు కొండపల్లి కోట నుండి పరిపాలన సాగించేవారన్నారు. జిల్లా యంత్రాంగం సహకారంతో సిఎస్‌ఆర్ నిధుల ద్వారా మరమ్మతులు, మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రత్యేక రోజుల్లో పర్యాటకులను ఆకర్షించేలా వివిధ కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు హంగులు, ఆర్భాటాల ఖర్చు లేకుండా శుభకార్యాలు నిర్వహించుకునేలా ప్రజల్లో అవగాహన కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ వై.వి.ప్రసన్నలక్ష్మి, జిల్లా టూరిజం అధికారి ఎ.శిల్ప, సహాయ టూరిజం అధికారి డి.గోపాల్, పురావస్తు శాఖ ఉపసంచాలకులు ఓ.రామసుబ్బారెడ్డి, పి. సురేష్, సహాయ సంచాలకులు స్వామినాయక్, నరసింహ నాయుడు, ఎస్.వెంకట్రావు, డివియం చైతన్య, స్థానిక తహశీల్దార్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



ఖిల్లాలో కొండపల్లి బొమ్మలను ఫొటో తీసుకుంటున్న కలెక్టర్ లక్ష్మిశ

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు

సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటాలు కొనసాగిస్తామని సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు స్పష్టం చేశారు. గురువారం మచిలీపట్నంలోని సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 15, 16, 17 తేదీల్లో చల్లపల్లిలో సిపిఎం కృష్ణాజిల్లా మహాసభ విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. కృష్ణాజిల్లా అభివృద్ధికి దోహదం చేసే ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని, ప్రజలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేసే భారాలను ఉపసంహరించుకోవాలని రానున్న రోజుల్లో పోరాటాలను ఉధృతం చేయనున్నట్లు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం ట్రూఅప్ ఛార్జీల పేరిట భారం వేసి స్మార్ట్ మీటర్లు బిగించినప్పుడు టిడిపి, జనసేన పార్టీలు వ్యతిరేకించాయని, అధికారంలోకి వచ్చాక అవే విధానాలను తూచ తప్పకుండా అమలు చేస్తూ, ప్రజలపై మరిన్ని భారాలు వేయటానికి సిద్ధపడిందన్నారు. కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల బిగింపును మరింత వేగవంతం చేసిందని, విద్యుత్ ఛార్జీలు పెంచమని, నాణ్యమైన విద్యుత్తు అందిస్తామన్న వాగ్దానాలను తుంగలో తొక్కిందని విమర్శించారు. పంటల్ని అమ్ముకోవడానికి రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తోందని, (మిగతా 2లో)



మాట్లాడుతున్న సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి నరసింహారావు

రేపటి నుంచి భవానీ దీక్ష విరమణలు

- బస్టాండ్, రైల్వే స్టేషన్లలోనూ ప్రసాదం అమ్మకాలు
- ఏర్పాట్లపై దుర్గగుడి ఇఒ రామారావు సమీక్ష

ప్రజాశక్తి-వన్‌టౌన్

ఈ నెల 21 నుండి 25వ తేదీ వరకు జరిగే భవానీ దీక్ష విరమణల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దుర్గగుడి ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. దుర్గగుడిలోని మహామండపం ఆరో అంతస్తులో వివిధ విభాగాల సిబ్బందితో ఏర్పాట్లపై సమీక్షా సమావేశం గురువారం నిర్వహించారు. గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో ఉంచుకుని క్యూ లైన్‌లు, షెడ్లు, లైటింగ్, మైక్, సౌండ్ ఏర్పాట్లు, ఇరుముడి విరమణ పాయింట్ల నిర్వహణ, హోమ గుండాల నిర్వహణ తదితర ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ యాత్రికులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. దర్శనం అందరికీ ఉచితమని, అంతరాలయం, దర్శన టిక్కెట్లు ఉండవని, ఆర్జిత సేవలు నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు. 21న ఉదయం 6.30 గంటలకు అమ్మవారి దర్శనం ప్రారంభమవుతుందన్నారు. మిగిలిన రోజుల్లో ఉదయం 3 నుండి రాత్రి 11 గంటల వరకు అమ్మవారి దర్శనం ఉంటుందని చెప్పారు. కనకదుర్గానగర్‌లోని ప్రసాదం కౌంటర్లతో పాటుగా బస్టాండ్, రైల్వే స్టేషన్ (1వ ప్లాట్ ఫామ్)లలో మూడు షిఫ్ట్‌ల్లో ప్రసాదం కౌంటర్లు పని చేస్తాయని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఈవో ఎం.రత్నరాజు, ఈఈలు కోటేశ్వరరావు, టి.వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దుర్గగుడి ఇఒ రామారావు

మొదటిపేజీ తరువాయి

గన్నవరంలో చిరుత కలకలం

చిరుతపులి మృతి ఘటన సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని చిరుత కళేబరాన్ని పరిశీలించారు. పులి కాళ్ల గోర్లు మాయం కావడాన్ని గుర్తించారు. చిరుత కళేబరాన్ని దహనం చేశారు. దీనిపై జిల్లా అటవీశాఖ అధికారిణి సునీత మాట్లాడుతూ పులి గోళ్లు మాయం కావడం, ఉచ్చులు పెట్టడంపై విచారిస్తామని, వన్యప్రాణుల రక్షణతో పాటు ప్రజల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆత్కూరు ఎస్ఐ సురేష్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. రైతులు, కూలీలు, మేకల పెంపకందారులు అడవిలోకి వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు

తుపాన్లు, వాయుగుండాల నేపథ్యంలో నిబంధనలు సడలించి, అన్ని రకాల ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ పనులు వేగవంతం చేసి సమయానికి పూర్తి చేయాలని, మచిలీపట్నం నుండి రేపల్లె రైలు మార్గం ఏర్పాటును వేగవంతం చేయాలని, ఉపాధి హామీ చట్టానికి నిధులు పెంచాలని, కూలీలకు రోజుకు 600 రూపాయలు వేతనాన్ని ఇచ్చి సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శవర్గ సభ్యులు కళ్లం వెంకటేశ్వరరావు, టి.వి లక్ష్మణస్వామి, కె శివనాగేంద్ర, శీలం నారాయణరావు, సిపిఎం నగర కార్యదర్శి బూర సుబ్రమణ్యం పాల్గొన్నారు.

సిఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. గురువారం ఆయన జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు, స్థానిక శాసనసభ్యులు బోడే ప్రసాద్, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్ ఇతర అధికారులతో కలిసి పెనమలూరు మండలంలోని గంగూరులో హెలిపాడ్, రైతు సేవ కేంద్రం, శ్రీ వెంకటాద్రి రైస్ మిల్ వద్ద ఏర్పాట్లు, అదేవిధంగా కంకిపాడు మండలం ఈడుపుగల్లు గ్రామంలోని అంగనవాడి కేంద్రం వద్ద జరుగుతున్న ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు.

రైతు గోడు వినేనా?

కామన్‌రకం 75 కిలోల బస్తాకు ఎంఎస్‌పి రూ. 1725గా నిర్ణయించారు. ఈ నెల రెండో తేదీన కోత కోశారు. కోలవెన్ను రైతు సేవాకేంద్రంలో 10 రోజుల వరకు సంచులు ఇచ్చారు. సంచులు నింపాక నాలుగు రోజులకు లారీ పంపారు. సంచులు తరుగుపోను 10.200 కిలోలు ఉన్నాయి. ఆర్‌బికెలో తేమశాతం 18 ఉందని చెప్పారు. రైస్‌మిల్లులో 20 వచ్చిందని 9,600 కిలోలను మాత్రమే లెక్కలోకి తేసుకున్నారు. నూర్పిడి పూర్తయిన 15 రోజులకు అధిక తేమ ఉందని చెప్పడం రైతును ఆవేదనకు గురిచేసింది. 75 కిలోల బస్తాలను పరిగణలోకి తీసుకుంటే 10 బస్తాల 60కిలోలు తగ్గించారు. మొత్తం రూ. 18,971 నష్టపోయినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరొక రైతు ఘంటసాల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కొలుసు చందు రెండు ఎకరాల్లో ఎంటియు 1061 సాగు చేశారు. తేమశాతం 17పై గ్రేడ్ ఏ రకం ధాన్యం 75 కిలోల బస్తాకు ఎంఎస్‌పి రూ. 1740 ప్రభుత్వం నిర్ణయించింది. వాతావరణ పరిస్థితులు బాగోకపోవడంతో తేమశాతం 21 ఉండగా విక్రయించారు. ఘంటసాలపాలెం రైతు సేవా కేంద్రంలో 75 కిలోల బస్తాకు రూ.1520 ధర నిర్వయించారు. 21 శాతం తేమను పరిగణనలోకి తీసుకుంటే బస్తాకు రూ.1670.40 రావాలి. సగటున ఒక్కో బస్తాకు రూ 150.40 కోత పెట్టారు. ఎకరాకు 33 బస్తాలు చొప్పున 66 బస్తాలకు రూ.9,926.40 నష్టపోయారు. ఈ ఇద్దరే కాదు. జిల్లాలో ఎక్కువ మంది రైతులు ఈ తరహాలోనే మిల్లర్ల దోపిడికి గురయ్యారు. ప్రభుత్వం సాగుకు అనుమతించిన ఎంటియు 1062 ధాన్యం సేకరణకు మిల్లర్లు కుంటి సాకులు చెప్పారని రైతులు వాపోతున్నారు. బస్తా రూ. 1740కి కొనాల్సిన ఈ రకం ధాన్యానికి కొన్ని ప్రాంతాల్లో రూ. 1350 నుంచి 1450కి మాత్రమే కొన్నారు. ఇప్పటికి ఈ రకం ధాన్యం విక్రయాలకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

ధాన్యం సేకరణ ఇలా

ఈ ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో 1,51,718 హెక్టార్లలో వరి సాగయింది. ఈ నెల 17వ తేదీ నాటికి రైతులు 2,92,456.36 మెట్రిక్ టన్నులు ధాన్యం ఆర్‌ఎస్‌కెల ద్వారా విక్రయించారు. సగటున రోజుకు 12 వేల మెట్రిక్ టన్నులు సేకరిస్తున్నారు. వరుస అల్పపీడనాల ప్రభావంతో వాతావరణ మార్పులతో ఆదోళన చెందిన రైతులు తేమశాతం ఎక్కువగా ఉన్న ధాన్యాన్ని విక్రయించుకోవాల్సి వస్తోంది. జిల్లాలో 159 రైస్ మిల్లులున్నాయి. అధిక తేమ ఉన్న దాన్యాన్ని డ్రయర్ మిల్లులకు తరలించాలి. జిల్లాలో ఆరు వేల టన్నుల సామర్థ్యం ఉన్న 60 రైస్ మిల్లుల్లో మాత్రమే డ్రయర్ల సౌకర్యం ఉంది. రోజు వారీ దాన్యం దిగుబడుల్లో సగం సామర్థ్యం మాత్రమే ఉంది. ఈ పరిస్థితుల్లో ధాన్యం అమ్మకాల్లో రైతులు సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోంది. జిల్లాలో మరో 3 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఈ సీజన్‌లో సేకరించాల్సి ఉంటుందని అంచనా. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతులతో ముఖాముఖిలో ఈ సమస్యలపై దృష్టి సారించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సి ఉంది.

దొంగలకు అడ్డాగా పిఎన్ బస్‌స్టేషన్

పట్టపగలే పార్సిల్ బండిల్ అపహరణ



ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లో చోరీలు యధేచ్ఛగా జరిగిపోతున్నాయి. దొంగలకు అడ్డూ అదుపు లేకుండా పోవడంతో... ఇష్టారాజ్యంగా రెచ్చిపోతున్నారు. అందరూ చూస్తుండగానే పట్టపగలే దొంగతనాలకు పాల్పడుతున్నారు. అయితే అటు ఆర్టీసి అధికారులు కానీ, ఇటు పోలీసులు కానీ కింమ్మనకుండా ఉండిపోతున్నారు. చివరకు బస్‌స్టేషన్‌లో భద్రత అంతా డొల్లగా తయారయింది. పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ ఆవరణలో గురువారం పట్టపగలే పార్సిల్ బండిల్ దొంగతనం చేసిన ఘటన ఆర్టీసి అధికారుల్లో పెద్ద దుమారాన్ని రేపింది. కనీసంగా ఈ ఘటనకు సంబంధించి పక్కనే ఉన్న కృష్ణలంక పోలీసులకు కూడా ఫిర్యాదు అందలేదని సదరు స్టేషన్ రైటర్ ప్రజాశక్తికి వివరించారు. బస్‌స్టేషన్‌లో ఉన్న ఔట్‌పోస్టు పోలీస్టేషన్‌కు ఫిర్యాదు అందితే తప్పని సరిగా తమకు వస్తుందని ఆయన వివరించడం గమనార్హం. ఆటోనగర్‌కు చెందిన బస్సును ప్లాట్ ఫామ్‌లో బస్ డ్రైవర్ ఉంచగా బస్సు డిక్కీ వెనుక నుంచి ఓపెన్ చేసి దుండగుడు పార్సిల్ బండిల్స్‌ను తస్కరించిన దృశ్యాలు సిసి కెమెరాలో రికార్డు అయ్యాయి. ఇదే విషయం వే టు న్యూస్, ఇతర ప్రచార మాధ్యమాల్లో కూడా పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నా...ఆర్టీసి అధికారుల్లో కనీసమైన చలనం లేకపోవడం ఏమిటనే దిశగా ఆర్టీసి ఉద్యోగుల్లో చర్చ జరుగుతుంది. ఇదే రీతిలో ఇటీవల కాలంలో ఆర్టీసి బస్‌స్టేషన్‌లో అనేక చోరీలు, ప్రమాదాలు చోటు చేసుకున్న ఉదంతాలు లేకపోలేదు. కొన్ని స్టేషన్‌లో ఫిర్యాదు కాగా, మరికొన్ని స్టేషన్ దాక కూడా వెళ్లని ఘటనలు అనేకం అని ఆర్టీసి కార్మికులు వెల్లడిస్తున్నారు. నిత్యం లక్షలాది మంది ప్రయాణికులు, వందలాది ఆర్టీసి సర్వీసులతో విపరీతమైన రద్దీతో ఉండే పిఎన్ బస్‌స్టేషన్ ఏ నిమిషం ఏమి జరుగుతుందోనని చెప్పలేని పరిస్థితి తయారయింది. బెగ్గర్స్, బ్లేడ్ బ్యాచ్, విటులు, కుక్కలు, పందులు, పశువులకు నిలయంగా తయారయ్యి... బస్‌స్టేషన్ అంతటా యధేచ్ఛగా సంచరిస్తా ఉంటారు. వీరికి అడ్డూ అదుపు లేకుండా పోయింది. మరొక వైపున ఉత్తరాంధ్ర ఏజెన్సీ ప్రాంతం నుంచి నిర్భయంగా ఆర్టీసి సర్వీసుల్లోనే గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు ఈ ప్రాంతానికి దిగుమతి అవుతూ...ఇక్కడ నుంచి ఇతర ప్రాంతాలకు పంపిణీ జరుగుతుంటుందని ప్రతి ఒక్కరిలో జరుగుతున్న చర్చ కానీ, పోలీసుల రిపోర్టులో దాగి ఉన్న నివేదికలు విధితం చేస్తున్నాయి. వీటన్నింటికీ ప్రధానంగా బస్‌స్టేషన్ చుట్టూతా ప్రహరీగోడ లేకపోవడం, మరొక వైపున పొదుపు పేరుతో గతంలో ఉన్న సెక్యూరిటీ సిబ్బందిని మొత్తాన్ని తొలగించి, ప్రస్తుతం నామ్‌కే వాస్తేగా కొద్దిమందిని సిబ్బందిని ఉంచడంతో అసలకే మోసం అన్నట్లుగా బస్‌స్టేషన్‌లో భద్రత కరువైంది. అందరూ చూస్తుండగానే పట్టపగలు ఆర్టీసి బస్సు డిక్కీ వెనుక నుంచి ఓపెన్ చేసి, దుండగుడు పార్సిల్ బండిల్స్‌ను నిర్భయంగా దొంగిలించుకుపోతున్న దృశ్యాలు సిసి పుటేజ్‌లో నిక్షిప్తమై ఉన్న విషయాలపై ఆర్టీసి అధికారులు స్పందించాల్సి ఉందని ఆర్టీసి కార్మికులు, ఉద్యోగులు వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసి బస్‌స్టేషన్‌లోనే ఉన్న పార్సిల్ ఆఫీసులో అనేక సరుకులు ఇదే రీతిలో చోరీకి గురిఅవుతుండటం, మరికొన్ని దెబ్బతినడం, ఇంకొన్ని వేరే అడ్రస్‌కు పంపించడం, ఇలా సరుకుకు భద్రత లేకుండా పోయిందనే వాతావరణం నెలకొన్నది. ఇప్పటికయినా సంబంధిత ఉన్నతాధికారులు ఆర్టీసి బస్‌స్టేషన్‌లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవడంతో పాటు సెక్యూరిటీని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పక తప్పదు.

దోమల నియంత్రణకు యాంటీ లార్వా ఆపరేషన్

ప్రజాశక్తి-విజయవాడ: దోమల నివారణకు యాంటి లార్వా ఆపరేషన్ విస్తృత స్థాయిలో నిర్వహించాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం గుణదలలోని బుడమేరు కాలువలో పూడికలు తీసి యాంటి లార్వా ఆపరేషన్ కార్యక్రమం విస్తృత స్థాయిలో జరిగిందని కమిషనర్ తెలిపారు. దోమల నియంత్రిణకు ఫాగింగ్, సైడ్ కాలువల్లో పూడికలు తీయటం, ఎమ్మెల్ ఆయిల్స్ ప్రే లాంటి యాంటీ లార్వే ఆపరేషన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బుడమేరు కాలువలో ట్రక్సర్ మెషిన్, పడవలో మలేరియా వర్కర్స్‌తో, లాంగ్ ఆర్మ్‌తో విస్తతంగా కాలువలో పూడికలను తీశారు. దోమల ద్వారా కలుగు వ్యాధుల బారిన పడకుండా ఉండే విధంగా బయాలజీ సూర్యకుమార్ చర్యలు తీసుకున్నారన్నారు.

రెవెన్యూ సదస్సుల్లో అర్జీల స్వీకరణ



అవనిగడ్డలో మాట్లాడుతున్న మండలి బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల పరిధిలోని పాగోలు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ భూ సమస్యలకు సంబంధించి ఏడు అర్జీలను డిప్యూటీ తాసిల్దార్ శ్రీలతకు సమర్పించారు. రెవెన్యూ సదస్సు అనంతరం డిప్యూటీ తహసీల్దార్ శ్రీలత గ్రామంలో పర్యటించారు. అంగన్వాడీ కేంద్రం ను పరిశీలించారు. పిల్లలకు అందుతున్న పౌష్టికాహారం గురించి ఆరా తీశారు. హైస్కూల్‌ను సందర్శించి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోట శ్రీనివాసరావు, జడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి కార్యదర్శి పిట్టు రాంబాబు, వీఆర్వో జయరాం, దేవాదాయ శాఖ అధికారిని యు. జయశ్రీ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : మండలంలోని విన్నకోట గ్రామంలో రెవెన్యూ సదస్సును గురువారం నిర్వహించారు. గ్రామ రైతులు, ప్రజలు తమ భూ సమస్యల తో కూడిన అర్జీలను రెవెన్యూ సదస్సు లో అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోసాల జ్యోతి, మండల సర్వేయర్ పర్వీన్ సుల్తానా, ఆర్ ఐ శివకుమార్, వీఆర్వో పాల్గొన్నారు. **ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్** : మచిలీపట్నం మండలం పోతేపల్లి పంచాయితీలోని ఉల్లిపాలెం, మాచవరం గ్రామలలో రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ సత్యనారాయణ మాట్లాడారు. ఈ సదస్సులో గోపు సత్యనారాయణ, కుంచె దుర్గ ప్రసాద్, తలారి సోమశేఖర్ ,మండల సర్వేయర్ రాజాబాబు ,రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, కమ్మిలి మధు, శ్రీపతి చంద్రం ,కాటం మధు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : భూ సమస్యల శాశ్వత పరిష్కా రానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. గురువారం పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడారు. తాసిల్దార్ కే నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మూడ డిప్యూటీ కలెక్టర్ ఐ పద్మావతి, ఎంపీపీ తుంగల సుమతి దేవి, సర్పంచ్ గోరుముచ్చు ఉమా, ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, దేవాదాయ శాఖ మండల అధికారి యార్లగడ్డ శ్రీనివాస్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష పాల్గొన్నారు.

మందుబాబులకు నిలయంగా గ్రామపంచాయతీ.

ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్

అవనిగడ్డ పంచాయతీలోని సచివాలయం గదులలో మందుబాబుల నిలయంగా మారిపోవడంతో ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొనేందుకు విచ్చేసిన ఎమ్మెల్యే పంచాయతీ కార్యాలయం సచివాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కొన్ని గదులలో మెట్లపై మద్యం మద్యం సీసాలు కనిపించగా కొన్ని గదులు అపరిశుభ్రంగా ఉండటంతో అధికారులను నిలదీశారు. తక్షణమే శుభ్రం చేయించి కార్యాలయంలో మద్యపానం అరికట్టాలని హెచ్చరించారు. కార్యాలయంలోనే మద్యం సేవిస్తుంటే ఏం చేస్తున్నారంటూ ఇంచార్జ్ కార్యదర్శి అనితను ప్రశ్నించారు. తక్షణమే భద్రతా చర్యలు చేపట్టి మందుబాబులు కార్యాలయంలోకి ప్రవేశించకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు.



గుడ్లవల్లేరు మండలంలో..



మచిలీపట్నంరూరల్‌లో...

ట్రాక్టర్ బోల్తా : మహిళా కూలీ మృతి



మృతిచెందిన లక్ష్మి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : ట్రాక్టర్ బోల్తా పడి మహిళ మతి చెందగా మరో ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలైన ఘటన మండలంలో గురు వారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చాగంటి పాడు గ్రామానికి చెందిన కొంత మంది కూలీలు భీమవరపు భగవాన్ రెడ్డి అనే వ్యక్తి మినుములు పోత మిషన్‌పై పనిచేస్తూ వుంటారు. కరకట్ట మీద నుంచి పిల్లివానిలంక వైపు వున్న పొలాలలో మినిమపంట నర్చడానికి ట్రాక్టర్ దింపడంతో ట్రాక్టర్ గోతులలో పడి మినప కోత మిషన్ తిరగబడిపోయింది. మిషన్ పై ఉన్న యాదనాల లక్ష్మి (46) అక్కడికక్కడే మతి చెందింది. లక్ష్మికి ఇద్దరు పిల్లలు భర్త ఉన్నాడు. భర్త లింగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. మరో ఇద్దరు మహిళలు నందేటి శిరీష, నిమ్మకూరి నాగమణిలకు తీవ్ర గాయాలయ్యాయి. లక్ష్మి మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉయ్యూరు ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు,క్షతగాత్రులను చికిత్స కోసం హాస్పిటల్ కి తరలించినట్లు పోలీసులు తెలిపారు.


21న రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చదరంగం పోటీలు



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ది విజయవాడ చెస్ అసోసియేషన్, ఆంధ్ర చెస్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ నెల 21న రాష్ట్ర స్థాయి ర్యాంకింగ్ చదరంగం పోటీలు జరుగుతాయని నిర్వాహకులు మందుల రాజీవ్ తెలిపారు. నగరంలోని కలెక్టర్ కార్యాలయంలో పోటీలకు సంబంధించిన బ్రోచర్‌ను గురువారం కలెక్టర్ ఆ వి ష్క రిం చా ర ు. అనంతరం రాజీవ్ మాట్లాడుతూ శనివారం నగరంలోని అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు నగర పాలక సంస్థ పాఠశాలలో చదరంగం పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు 26 జిల్లాల నుంచి సుమా రుగా 300 మంది క్రీడాకా రులు పాల్గొంటున్నారని అన్నారు. క్రీడాకారులకు అవసరమైనటువంటి వసతులు, క్రీడా ప్రాంగణం సిద్ధం చేస్తున్నట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండి అక్బర్ బాషా మందుల రాజీవ్ తెలిపారు. రాష్ట్రస్థాయి చదరంగ పోటీలకు మన జిల్లా నుంచి ఆసక్తి గల క్రీడాకారులు 9030308811ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

మండలి పరామర్శ

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి గ్రామ పంచాయతీ ఈఓ పీవీ మాధవేంద్రరావును నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పరామర్శించారు. మాధవేంద్రరావు మాతమూర్తి పేర్ని భోగేశ్వరమ్మ ఇటీవల మృతి చెందగా, గురువారం చల్లపల్లి పడమర వైపు వారి స్వగహంలో భోగేశ్వరమ్మ కుమారులు ప్రభుత్వ ఉపాధ్యాయుడు పేర్ని సత్యనారాయణ, పంచాయతీ ఈఓ మాధవేంద్రరావు, ఆర్ఎంపీ వైద్యులు పేర్ని మధులను పరామర్శించారు. భోగేశ్వరమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆమె మృతి పట్ల సంతాపం తెలిపారు. ఆయన వెంట సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మోర్ల శివ, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు బొందలపాటి వీరబాబు, రావి రాజేశ్వరరావు ఉన్నారు.



మృతుల కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న మండలి వెంకట్రాం

విశ్రాంత ఉపాధ్యాయులు నాంచారయ్య కన్నుమూత



నాంచారయ్య (ఫైల్)

ప్రజాశక్తి-చల్లపల్లి : విశ్రాంత ఉపాధ్యాయులు వేములపల్లి వెంకట నాంచారయ్య (86) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు. ఇంగ్లీషు మాస్టారుగా, క్రమశిక్షణకు మారు పేరుగా నాంచారయ్య మాస్టారు అందరికీ పరిచయస్తులు. ఎంతోమంది విద్యా ర్థులకు ఇంగ్లీష్ బోధించటంతోపాటు వారికి క్రమశిక్షణ, విలువలు నేర్పిన మాస్టారుగా నాంచారయ్య అందరి హదయాల్లో నిలిచారు. మాస్టారి భౌతిక కాయాన్ని రామానగరంలోని మాజీ ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు బజారులో వారి స్వగహంలో ఉంచారు. శుక్రవారం ఉదయం భౌతిక కాయాన్ని మెడికల్ కళాశాలకు అప్పగించనున్నారు. మరణించాక సైతం వైద్య విద్యార్థులకు ఉపయోగపడాలన్నది మాస్టారి కోరిక కావటంతో వారి చివరి కోరికమీదట శరీరదానం చేయనున్నారు. నాంచారయ్య భౌతిక కాయాన్ని మాజీ ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు, చల్లపల్లి ఉప సర్పంచ్ ముమ్మనేని నాని, విజయ అకాడమీ ప్రిన్సిపాల్ నాగళ్ల భీమారావు, ఉపాధ్యాయ బందం సందర్శించి నివాళులు అర్పించారు. నాంచారయ్య మాస్టారు మతి పట్ల సిపిఎం కష్ణా జిల్లా కార్యదర్శి వర్గు‌లో శీలం నారాయణరావు సంతాపం ప్రకటించారు.

సంక్షేమ బోర్డు కొనసాగించాలని నేడు ధర్నా



బందరులో మాట్లాడుతున్న బిల్డింగ్ వర్కర్స్ నాయకులు



ఉయ్యూరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును కొనసాగించాలని డిమాండ్ చేస్తూ కృష్ణా జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం కలక్టరేట్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు ఈ ధర్నాలో నిర్మాణ రంగ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కెవి గోపాలరావు తెలిపారు.గురువారం స్థానిక సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో గోపాలరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు సుదీర్ఘ పోరాటాలు చేసి సంక్షేమ బోర్డును సాధించుకున్నామ అన్నారు. అయితే గత వైసిపి ప్రభుత్వం దుర్మార్గంగా 1214 మెమో తీసుకొచ్చి కార్మికుల పొట్ట కొట్టిందన్నారు. ఎన్నికల్లో తెలుగుదేశం కూటమి అధికారంలోకి వస్తే సంక్షేమ బోర్డుని పునరుద్ధరిస్తామని కార్మికులకు అండగా ఉంటామని వాగ్దానాలు చేసిన ముఖ్యమంత్రి గత ఆరు నెలలుగా ఒక్కసారి కూడా సంక్షేమ బోర్డు గురించి మాట్లాడని పరిస్థితి అన్నారు. ఈ సమావేశంలో మీర్ అలీ అక్బర్, సంఘ నాయకులు జె పౌలు ,పని పల్లి సత్యనారాయణ, రజాలు ,హుస్సేన్, సిఐటియు పట్టణ కార్యదర్శి సిహెచ్ జయ రావు లు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-ఉయ్యూరు** : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మచిలీపట్నంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట శుక్రవారం తలపెట్టిన ధర్నా జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మికుల యూనియన్ నాయకుడు సిద్దినేని ప్రసాద్ పిలుపు నిచ్చారు. కార్మికులకు క్లైములు మంజూరుచేసి అపరిష్కృతంగా ఉన్న డిమాండ్లు పరిష్కరించాలని జరుపతలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం ఉయ్యూరులో కరపత్రాలు పంపిణీ చేశారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిద్ధినేని ప్రసాద్, సీఐటీయు నాయకుడు బి. రాజేశ్ ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించాలి

పజాశక్తి-గన్నవరం : వర్ష సూచనలతో రైతులు దాన్యం ఆరబెట్టటానికి అదనపు కూలీలు, టార్పాలు అద్దె,,రవాణా చార్జీలుకు అయిన ఖర్చును ప్రభుత్వం నష్ట పరిహారం కింద ఎకరానికి రు 5000లు ఇవ్వాలని గన్నవరం జడ్పీటీసీ ఎలిజబెత్ బెత్ రాణి డిమాండ్ చేశారు. గన్నవరం మండలం లోని సావారిగూడెం,ముస్తాబాద, సూరంపల్లి, పురుషోత్తపట్నం, కొండపవులూరు,గ్రామాలు పోలలోని వరి పంట కోసి ఆరబెట్టిన వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెవిన్యూ, అగ్రికల్చర్ అధికారులు మండలంలోని అన్ని గ్రామాలు పర్యటించి రైతులకు కావలసిన సహాయ ఏర్పాట్లు చేసి ఆదుకోవాలని కోరారు.



ఇబ్రహీంపట్నంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేస్తున్న దృశ్యం

అమిత్‌షా వ్యాఖ్యలకు నిరసనగా ఆందోళన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను కించపరిచిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా దేశ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, మంత్రివర్గం నుండి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని కోరుతూ సిపిఐ, దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో గురువారం తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి అమిత్‌షా వ్యాఖ్యలకు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జల్లి విల్సన్, నగర పార్టీ సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బుట్టి రాయప్ప, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోవాలని, కేంద్ర మంత్రివర్గం నుండి ప్రధానమంత్రి అమిత్ షాను తక్షణమే భర్తరఫ్ చేయాలని ఏఐసీసీ పిలుపుమేరకు పిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి ఆదేశాల మేరకు కొండపల్లిలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొర్రా కిరణ్, స్థానిక నాయకులతో కలిసి క్షీరాభిషేకం చేసి నిరసన తెలిపారు.



వక్ఫ్ బోర్డు ఛైర్మన్‌కు సన్మానం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అజీజ్‌ను ముతావల్లిల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హాజీ కేఎం షకీల్ షఫీ నేతృత్వంలో గురువారం విజయవాడలో ఘనంగా సన్మానించారు. వక్ఫ్ బోర్డు కార్యాలయంలో ఛైర్మన్‌ను రాష్ట్ర ముతావల్లిల సంఘ నాయకులు కలిసి అభినందలు తెలిపారు. ఈ సందర్భంగా ముతావల్లీలు, దర్గా కమిటీల సమస్యలను అజీజ్ దష్టికి తీసుకువెళ్లారు. అనంతరం షకీల్ షఫీ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు వక్ఫ్ బోర్డు ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అజీజ్‌ను కలిసినట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ముతావల్లీలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా, చాలా సావధానంగా విని అన్నీ పరిష్కరిస్తామని చెప్పారని తెలిపారు. అందరినీ కలుపుకొని ప్రతి దర్గా, మసీదు అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. వక్ఫ్ ట్రిబ్యునల్‌ను సక్రమంగా పని చేసేలా చూస్తామని, దర్గాలు, మసీదులకు ఆదాయం వచ్చేలా వక్ఫ్ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా పెట్రోల్ బంక్‌లు వంటి వాటికి చట్టబద్ధంగా లీజుకు ఇచ్చే అంశాలను కూడా పరిశీలిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. ముతావల్లీలు, దర్గా, మసీదు కమిటీలు, వక్ఫ్ బోర్డు పాలక మండళ్లు అందరూ కలిసి పని చేసి మైనారిటీల అభివృద్ధికి పాటుపడేలా చూస్తామని ఛైర్మెన్ చెప్పడం చాలా సంతోషంగా ఉందని షకీల్ షఫీ అన్నారు.

ముక్త్యాలలో రెవెన్యూ సదస్సు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని ముక్త్యాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం ప్రభుత్వ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సులో ఇన్చార్జ్ మండల తహశీల్దార్ పి.మనోహర్ పాల్గొన్నారు. ఈ సదస్సులో పలువురు ప్రజలు ఎంఆర్‌ఒకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముక్త్యాల సర్పంచ్ షేక్ అస్మతోన్, ముక్త్యాల పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మండల సర్వేయర్ అనూష్ బాబు, విఆర్‌ఒ టి.చంద్రశేఖర్, కోటిలింగా హరి హర మహా క్షేత్రం కార్యనిర్వహణాధికారి హరి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రవాణా సమస్యలు పరిష్కరించాలి


మాట్లాడుతున్న గోపాల్ నాయుడు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పొరుగు రాష్ట్రాల కన్నా మన రాష్ట్రంలో పన్నులు అధికంగా ఉండటం వల్ల ఏటా లారీ యజమాని ఒక్కో వాహనానికి రూ.2 లక్షలు మేర నష్టపోతున్నాడని రాష్ట్ర లారీ యాజమానుల సంఘం అధ్యక్షులు గోపాల్ నాయుడు అన్నారు. ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం విజయవాడలోని కృష్ణా జిల్లా లారీ ఓనర్ల సంఘం హాల్లో గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లారీ యజమానులు పక్కరాష్ట్రాల్లో డీజిల్ కొనుగోలు చేయడం వల్ల ఆదాయం కోల్పోతున్న అంశాన్ని రాష్ట్రప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఏపీ లారీ ఓనర్స్ ప్రధాన కార్యదర్శి వై.వి.ఈశ్వరరావు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో గ్రీన్ టాక్స్ తగ్గిస్తామని, కాంపౌండింగ్, చలానా సమస్యలు పరిష్కరిస్తామని కూటమి ఇచ్చిన హామీ నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ పోర్టల్ ఈ ప్రగతిని కేంద్ర వాహన్‌లో కలిపినందున అప్ లోడింగ్ పరంగా తీవ్ర జాప్యం జరిగి లారీ యజమానులు ఇబ్బంది పడుతున్నారన్నారు. వాహన్‌లో వస్తున్న కేసులన్నిటిని మార్చి 31 వరకు వాయిదా వేసి ఆర్టీవో ఆఫీసుల్లోని పనులకు ఆటంకం కలగకుండా చేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతూ సమావేశం ఏకగ్రీవతీర్మానం చేసింది. చెన్నుపాటి వజీర్ మాట్లాడుతూ టోల్‌గేట్ రేట్లు ఏటా 7 శాతం మేర పెంచడంలో హేతుబద్ధత లేదన్నారు. వివిధ జిల్లాల నుంచి పెద్దసంఖ్యలో లారీ యాజమానుల సంఘాల నాయకులు విచ్చేశారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న మహేష్, సోమేశ్వరరావు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో పని చేస్తున్న శానిటేషన్ (ఆయా) వర్కర్ల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎం.సుబ్బారావుకు పాఠశాలల, కళాశాలల శానిటేషన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.మహేష్, జిల్లా నాయకులు ఎం.సోమేశ్వరరావు మాట్లాడుతూ శానిటేషన్ వర్కర్లకు ఐదు మాసాల నుంచి వేతనాలు మంజూరు చేయకపోవడంతో వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయన్నారు. దాదాపు 5 నెలల నుండి వేతనాలు పెడింగ్‌లో ఉన్నాయన్నారు. సెప్టెంబర్ 2న ప్రభుత్వం జిఓ నెం.413 విడుదల చేసిందన్నారు. ఈ జిఓ ప్రకారం పాఠశాల విద్య బడ్జెట్ అంచనాలు ఆయాలు, నైట్ వాచ్‌మెన్ వేతనాల కోసం రూ.64.38 కోట్ల మేర టాయిలెట్ల క్లీనింగ్ కోసం, రూ.23.52.03 కోట్లు రిలీజ్ చేసినట్లు జిఓలు ఇచ్చారన్నారు. ఇప్పటి వరకు 2 నెలలకు సగం వేతనాలు మూడు వేలు, ఒక నెల పూర్తి వేతనం రూ.ఆరు వేలు చెల్లించారన్నారు. నేటికీ ఇంకా ఐదు నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. 300 మంది విద్యార్థులకు ఒక ఆయా ఉండటం వల్ల ఆయాల పైన విపరీతమైన పనిభారం పెరిగిందన్నారు. 50 మంది విద్యార్థులకు ఒక ఆయాను నియమించాలని కోరుతున్నామన్నారు. శానిటేషన్ కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు.

21న అన్నవరపు బ్రహ్మయ్య 'ద్రవిడ సూరీడు' పుస్తకావిష్కరణ


అన్నవరపు బ్రహ్మయ్య


ప్రజాశక్తి - వన్‌టౌన్ : సీనియర్ పాత్రికేయులు, రచయిత అన్నవరపు బ్రహ్మయ్య రచించిన 'ద్రవిడ సూరీడు' (కరుణానిధి రాజకీయ జీవిత చరిత్ర) పుస్తకావిష్కరణ సభ డిసెంబర్ 21వ తేదీ భవానీపురం పున్నమి హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో జరుగుతుంది. రిటైర్డ్ ఐపిఎస్ అధికారి ఎం.రవీంద్రనాథ్ బాబు సభకు అధ్యక్షత వహిస్తారు. పుస్తకాన్ని రిటైర్డ్ ఐఎఎస్ అధికారి తెలంగాణ బిసి మేధావుల వేదిక ఛైర్మన్ టి.చిరంజీవులు ఆవిష్కరిస్తారు. తొలి కాపీని తెలంగాణ శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్న (సిహెచ్.నవీన్) స్వీకరిస్తారు. ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఎసిబి డిజిపి డాక్టర్ జె.పూర్ణచంద్రరావు, రైతు సాధికారిక సంస్థ సీఈవో బి రామారావు, రిటైర్డ్ డిఐజి బివి రమణ కుమార్, రచయిత డాక్టర్ ఎం ప్రభాకర్ తదితరులు పాల్గొంటారు. సీనియర్ జర్నలిస్టు సిహెచ్‌వివి సత్యనారాయణ పుస్తక సమీక్ష చేస్తారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్త ఎన్‌వి రావు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు, రిటైర్డ్ ఆడిట్ అధికారి ఎం. కనకారావు, సూర్య పత్రిక కార్టూన్ లిస్ట్ నారు తదితరులు పాల్గొంటారు.

తోపుడు బండ్లు, బ్యానర్లు తొలగింపు


బ్యానర్లు తొలగింపు పనులు పర్యవేక్షిస్తున్న సిఐ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని ఎన్‌టిఆర్ సర్కిల్ పరిధిలో రోడ్డుకు అడ్డుగా ఉన్న తోపుడు బండ్లు, బ్యానర్లను తొలగించారు. పెరిగిపోతున్న ట్రాఫిక్ నివారణ దృష్ట్యా సిఐ పి.వెంకటేశ్వర్లు ప్రత్యేక శ్రద్ధతో మున్సిపల్ పాలక మండలి సహకారంతో గురువారం ఈ పనులు చేపట్టారు. ప్రతి ఒక్కరు పెరుగుతున్న జనాభాకనుగుణంగా వాహనాలు పెరుగుతుండటంతో ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయని, దీనికి రోడ్డుపై అమ్ముకుంటున్న స్ట్రీట్ వెండర్స్ అందరు సహకరించాలని సిఐ అన్నారు. సిఐ వెంట జగ్గయ్యపేట పట్టణ ఎస్ఐ రాజు, ట్రాఫిక్ ఎస్ఐ ఆర్ శ్రీనివాస్, మున్సిపల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సర్దుబాటు ఛార్జీలు రద్దుచేయాలి


కరెంట్ బిల్లులు రద్దు చేస్తున్న సత్యబాబు, ఆదిలక్ష్మి తదితరులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : తాము అధికారంలోకి వస్తే కరెంటు ఛార్జీలు పెంచబోమన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు చెప్పారు. విద్యుత్ భారాలు రద్దు చేయాలని కోరుతూ గురువారం 50వ డివిజన్ సిపిఎం పశ్చిమ కమిటీ ఆధ్వర్యంలో జోడు బొమ్మలు వీధిలో నిరసన కార్యక్రమంలో కరెంటు బిల్లులు దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బోయి సత్యబాబు పాల్గొని మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీల భారాలు పేద ప్రజలపై మోపడం బాధాకరమన్నారు. అవినీతి ఆదాని ఒప్పందాలు రద్దు చేయాలని, విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లు ఆపాలని, పథకాల అమల్లో లేని శ్రద్ధ భారాలు వేయడంలో చూపిస్తున్న ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు, సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి. ఆదిలక్ష్మి, కె. సూరిబాబు, నగర కమిటీ సభ్యులు పి.రాజు. కె.రమణమ్మ, యన్.గురప్ప. ఎ.శ్రీను. పద్మ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధిపై సమావేశం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం జగ్గయ్యపేట మండల పరిధిలోని అందరూ పంచాయతీ కార్యదర్శులకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.నితిన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కుక్కల సంచారంపై తగు చర్యలు తీసుకోవడం, స్వామిత్వ సర్వే, హౌస్ ఓల్డ్ సర్వే చేయించుకుని వారి సర్వే, సచివాలయ సిబ్బంది హాజరు, శానిటేషన్‌కి సంబంధించి క్లోరినేషన్, సూర్య ఘర్ ఉచిత విద్యుత్ స్కీమ్‌కి సంబంధించి వివరించడంతో పాటు మొదలగు విషయాలపై తగు సూచనలు, సలహాలిచ్చారు. ఈ సమావేశంలో విస్తరణాధికారి కె.పద్మావతి, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దర్శనార్థం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్ హరినాథ్ దంపతుల వారు గురువారం ఆలయానికి విచ్చేశారు. వీరికి డిప్యూటీ ఈవో ఎం. రత్న రాజు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వీరు శ్రీ అమ్మవారి పంచహారతుల సేవలో పాల్గొన్నారు. వీరికి ఆలయ వేద పండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ డిప్యూటీ ఈవో అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటం అందజేశారు.

'రాణి అహల్యాబాయి' జీవిత చరిత్రపై అవగాహన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) కళాశాలలో గురువారం కళాశాలలో ఐ.సీ.సీ విభాగ ఆధ్వర్యంలో డాక్టర్ ఏ.రమాదేవి అధ్యక్షతన మహిళా విద్యార్థులకు 'మన వారసత్వ స్ఫూర్తి కర్తృత్వశాలిని రాణి అహల్యాబాయి' జీవిత చరిత్రను వివరిస్తూ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయవాడ మేరిస్ స్టెలా కళాశాల తెలుగు విభాగాధిపతి డా.వి.ఎన్.మంగదేవి పాల్గొని మాట్లాడుతూ మాతృశక్తి ఎంత శక్తిమంతంగా ఉంటుందో ఎంతగా పనిచేస్తోందో అదంతా అహల్యా బాయి చేసి చూపించిందన్నారు.

కోటక్ బిజ్‌ల్యాబ్స్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ ప్రారంభ ఆదాయ దశ స్టార్టప్‌లకు సాధికారత కల్పించే లక్ష్యంతో కోటక్ బిజ్ ల్యాబ్స్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించి నట్లు సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ హిమంష్ తెలిపారు. నగరంలోని బ్యాంక్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. వ్యాపారాలను సమర్థవంతంగా పెంచు కోవడంలో సహాయపడటానికి ఈ ప్రోగ్రామ్ రూపొందించబడిందన్నారు. ఐఐఎంఎ వెంచర్స్, టి-హబ్ టాప్ ఇంక్యుబేటర్‌ల సహకారంతో, మెంటర్ షిప్, మార్కెట్ యాక్సెస్, అడ్వైజరీ సపోర్ట్‌తో సహా తగిన యాక్సిలరేషన్ కార్యక్రమాలను కోటక్ బిజ్ ల్యాబ్స్ అందిస్తుందని తెలిపారు. అనేక ఇంక్యుబేటర్ ప్రోగ్రామ్‌లు స్టార్టప్‌ల (ఐడియా, కాన్సెప్షన్) ప్రారంభ దశపై దృష్టి సారి స్తుండగా, పోటీలో ముందుకెళ్లడం, ఉత్పత్తి మార్కెట్-ఫిట్‌ను మెరుగుపరచడం, విస్తరణ, స్కేలింగ్ కార్యకలాపాలకు నిధులను పొం దడం వంటి సవాళ్లను ఎదుర్కొనే ప్రారంభ వద్ధి స్టార్టప్‌లపై దృష్టి సారించే ప్రోగ్రామ్‌లు దీని ద్వారా రూపొందించినట్లు తెలిపారు.

అమిత్ షా వ్యాఖ్యలపై నిరసనలు



మచిలీపట్నంలో...


అవనిగడ్డలో...



కంకిపాడులో...


మోపిదేవిలో...

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : భారత హోం మంత్రి అమిత్ షా ఇటీవల పార్లమెంటులో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను అవమానకరంగా మాట్లాడాన్ని నిరసిస్తూ కెవిపిఎస్ (కుల వివక్ష వ్యతిరేక పోరాటం సంఘం) ఆధ్వర్యంలో గురువారం కోనేరు సెంటర్ లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సిహెచ్. రాజేష్ మాట్లాడుతూ అమిత్ షా నిజాయితీగా, బహిరంగంగా క్షమాపణలు చెప్పి రాజీనామా చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలు భారత రాజ్యాంగాన్ని అవమానించినట్లేనని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు కె. శర్మ మాటా ్లడుతూ రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలన్నారు, ప్రతి పౌరుడు దాని పవిత్రతను కాపాడుకోవాలని కోరారు. అంబేద్కర్ జాతికి చేసిన సేవలను కొనియాడారు. ఈ నిరసనలో కెవిపిఎస్ మండల కార్యదర్శి పి.రాజు, సిఐటియు జిల్లా కోశాధికారి బి. సుబ్రహ్మణ్యం, విలియమ్స్, విజయ్‌బాబు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బాబాసాహెబ్ డా బిఆర్ అంబేద్కర్ నుద్దేశించి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను పలు దళిత సంఘాల నేతలు ఖండించారు. ఎస్సీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కర్రా సునీల్ కుమార్, డా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మిడి విజయ్ లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** కేంద్రమంత్రి అమిత్ షాకు పరిపాలించే హక్కు లేదని, వెంటనే మంత్రి పదవికి, పార్లమెంటు సభ్యత్వానికి రాజీనామా చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పంచకర్ల రంగారావు అన్నారు. పార్లమెంటులో అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనంగా మోపిదేవి మండలం చిరుఓలులో గురువారం జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం సాక్షిగా పార్లమెంటులో ఈ రకమైనటువంటి వ్యాఖ్యానాలు సరైనది కాదు అని, ప్రధాన మంత్రి జోక్యం చేసుకొని పార్లమెంటు సభ్యత్వం నుండి, మంత్రి పదవి నుండి తప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బండి ఆదిశేషు, నాయకులు ఎం సురేష్ బాబు, బి నాగేశ్వరరావు, ఆర్ నాగమల్లేశ్వరరావు, బి బాబురావు, కర్ర నరేష్, బి రామారావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** అమితాషా అంబేద్కర్‌పై అహంకారపూరితమైన వ్యాఖ్యలు చేయడం పట్ల దళిత సంఘాల నేతలు గురువారం గన్నవరం సుందరయ్య పార్కు వద్ద నిరసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంపీడీవో ఏంజెల్ విజయ్ కుమార్ మాట్లాడుతూ అమితాషా పార్లమెంటరీ సభ్యత్వం రద్దు చేయాలని, కేంద్ర హెూం శాఖ మంత్రి పదవి నుంచి సస్పెండ్ చేయాలని, రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెంటనే 145 కోట్ల మంది దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో రిటైర్ వార్డెన్ డికొల్లు విజయ్ కుమార్, రిటైర్ బ్యాంకు మేనేజర్ నందం ప్రసాద్ ,బాపట్ల రవి , డి ఏ ఒ కె యన్ బాబురావు, దయాకర్ చందు, ఏ. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంమంత్రి అమితాషా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమనించటాన్ని ఖండిస్తూ కెవిపిఎస్ ఆధ్వర్యంలో గొడవర్రు గ్రామంలో నిరసన నిర్వహించారు. నిరసన కార్యక్రమన్ని ఉద్దేశించి ప్రజాసంఘాల నాయకులు తాడంకి నరేష్ మాట్లాడుతూ అమితాషా వెంటనే పార్లమెంటరీ సభ్యత్వం రద్దు చేయాలని, కేంద్ర హెూం శాఖ మంత్రి పదవి నుంచి సస్పెండ్ చేయాలని, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండలఅధ్యక్షులు జోజి, ప్రజాసంఘాల నాయకులు వి.మరియదాసు, బాబుజ్జి, జోజి, రాజకుమార్, కిరణ్,చంటి, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** మాలమహానాడు ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం అవనిగడ్డ రాజీవ్ సెంటర్లో నిరసన తెలిపి అమిత్ సా చిత్రపటాలను దహనం చేశారు. తక్షణమే అమిత్ షాను హెూం మంత్రి పదవి నుండి బర్త్ అఫ్ చేయాలని డిమాండ్ చేశారు. మాల మహానాడు నియోజకవర్గ ఇన్చార్జి బత్తుల రాజా మెరుగు రణధీర్, మద్దాల ధర్మారావు ,మాతంగి భిక్షం, ప్రకాష్ పాల్గొన్నారు

అమిత్ షా క్షమాపణ చెప్పాలి : బడే గౌతం

పార్లమెంట్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని భారత జాతికి క్షమాపణ చెప్పాలని వైసీపీ అభిమాని యువ నాయకులు బడే గౌతం డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంబేద్కర్ ని అవమానిస్తూ అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.



వెండి నాగపడగ బహూకరణ

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి గ్రామంలో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పులిగడ్డ గ్రామం వాస్తవ్యులు ప్రముఖ సమాజ సేవకురాలు మండలి నిహారిక గురువారం 450 గ్రాములు బరువు కలిగిన (సుమారుగా 50వేల రూపాయలు విలువ కలిగిన) వెండి నాగ పడగ స్వామివారికి కానుకగా ఇచ్చారు. ఆలయ ఉపకమిషనర్, కార్య నిర్వహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు పర్యవేక్షణలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి నిహారికను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు


క్రీడాకారులను అభినందిస్తున్న దృశ్యం

ఎన్‌టిఆర్ స్టేడియం క్రీడాకారులకు సత్కారం

ప్రజాశక్తి-గుడివాడ : ఇటివల తమిళనాడలో జరిగిన 62వ నేషనల్ ఛాంపియన్‌పిష్, రోలర్ హాకీ పోటిలలో ఎన్‌టిఆర్ స్టేడియం క్రీడాకారులు పలు పతకం సాధించడం అభినందనీయమని స్టేడియ కమిటి ఉపాధ్యక్షుడు, సంయుక్తా కార్యదర్శిలు యలవర్తి శ్రీనివాసరావు, కిలారపు రంగ ప్రసాద్ అన్నారు. గరువారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో పతకాలు సాధించిన వి.ఆషిక, కె.కారుణ్య, జి.దివిష, తదితరులు అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోచ్ వి.రాజు, స్టేడియం మేనేజర్ సత్యనారాయణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి-బంటుమిల్లి : రైతుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు కోరారు. గురువారం గుండాబత్తుల ఆంజనేయులు భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు రోజుల నుండి బంగాళా ఖాతంలో వాయుగుండం ప్రభావం వలన ఒక మోస్తరు నుంచి వర్షాలు కురియడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనేక మండలాల్లో వరి కోతలు జరుగుతున్నాయని, ధాన్యం రాసుల రూపంలోనూ వరి పనల రూపంలోనూ పొలాల్లోనే ఉండడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు.. కావున ప్రభుత్వం, ఉన్నతాధికారులు అధిక తేమశాతం ఉన్న , తడిసి దెబ్బతిన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులు, కౌలు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బంటు మిల్లి మండల రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మలిశెట్టి శివరాం ప్రసాద్ ,లంకదాసుల అజయ్ ఘోష్ కత్తివెన్ను మండల రైతు సంఘం అధ్యక్షుడు పట్టపు యేసు బాబు, రైతులు గౌరిశెట్టి నారాయణరావు పాల్గొన్నారు



గొట్టిపాటి చార్వికను అభినందిస్తున్న దృశ్యం

చార్వికకు పలువురు అభినందనలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : యూని వర్సల్ కాన్సెప్ట్ అఫ్ మెంటల్ అర్ధమెటిక్ సిస్టమ్(యు సీమాస్)ఆధ్వర్యంలో ఢిల్లీ యూనివర్సిటీ లో ఈనెల 14,15 తేదీలలో నిర్వహించిన అంతర్జాతీయ పోటీలో గుడ్లవల్లేరుకు చెందిన గొట్టిపాటి చార్విక తృతీయ స్థానం సాధించారు. 200 సమస్యలకు ఎనిమిది నిముషాలలో సాల్వ్ చేసి అధికంగా జవాబులు ఇచ్చి 3వ రన్నర్ అప్ గా నిలిచింది. ఈ సందర్భంగా స్థానిక లయన్స్ సేవా భవనంలో క్లబ్ ఆధ్వర్యంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిమ్మగడ్డ శశికళ, లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వైపీసీ ప్రసాద్, లయన్స్ క్లబ్ సభ్యులు పరంధామయ్య తదితరులుపాల్గొన్నారు.

ఆటోనగర్‌లో సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - గుడివాడ : ది కష్ణాజిల్లా ఇండస్ట్రియల్ అండ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆటోనగర్ కమిటీ గుడివాడ ఆధ్వర్యంలో ఎంఎల్సీ లక్ష్మణరావుతో కలిసి ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యువరాజుని కలిసి ఆటోనగర్‌లో ఉన్న సమస్యలపై గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా 30 ఎకరాలతో ఆటోనగర్ విస్తరణ జరిగి ఆటో నగర్ ఏర్పాటు చేయాలని, తాగునీరు ఏర్పాటు చేయాలని, తాగునీటి కొరకు పైపులైను వేశారు కానీ అవి నిరుపయోగంగా ఉన్నా యని వాటిని పరిష్కరించాలని, వీధిలైట్లు వేశారు కానీ అవి వెలగడం లేదని, ఏపీఐఐసీ వారికి ఈ సమస్య పరిష్కరించుటకు ఆదేశించాలని కోరారు. అలాగే ఆటోనగర్‌లో దొంగత నాలు జరుగుతున్నాయని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయుటకు ఏపీఐఐసీ వారికి ఈ సమస్యను పరిష్కరిం చుటకు ఆదేశాలు ఇవ్వాలని, ఆటోనగర్ పరిశుభ్రంగా ఉంచేవిధంగా మున్సిపల్ అధికారులకు సమస్యను పరిష్కరించుటకు ఆదేశాలు ఇవ్వాలని, సమావేశాలు నిర్వహించు కోవడానికి ఆటోనగర్‌లో ఉన్న రిజర్వ్ స్థలంలో 5 సెంట్లు భూమిని కేటాయించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు, యూనియన్ అధ్యక్షులు అబ్దుల్ హమీద్ అలియాస్ అమీర్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కుద్దుస్, సీఐటీయూ పట్టణ కార్యదర్శి టి. లక్ష్మణరావు, నాయకులు బొబ్బరపల్లి ఆంజనేయులు, ఎండి రషీద్ బేగ్, రెడ్డి నాగరాజు, కల్వకుంట నాగరాజు, మహదేవ ఆదినారాయణలు పాల్గొన్నారు.


పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతి పత్రం అందజేస్తున్న ఎంఎల్‌సి లక్ష్మణరావు

రెండు నెలల్లో 356 మంది బైండోవర్

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెండు నెలల్లో 356 మందిని బైండోవర్ చేసినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మైలవరం స్టేషన్ అధికారి జె.శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ తాము విధుల్లో చేరినప్పటినుండి పాత సారా నేరస్తులు 26 మందిని సారా మాన్పించి వేరే ఉపాధి చూపించామనీ, ఐదుగురిపై పీడీ యాక్టు పెట్టామని, సారా కేసుల్లో 76 మందిని బెల్ట్ కేసుల్లో 234 మందిని, మొత్తంగా 356 మందిని బైండ్ ఓవర్ చేసామని తెలిపారు. బైండోవర్ ఉల్లంఘించిన వారి నుండి అపరాధ రుసుం వసూలు చేశామని తెలిపారు.



ముఖ్యంగా రెడ్డిగూడెం మండలంలో అన్నేరావుపేట, రెడ్డిగూడెం, కునపరాజుపర్వలలో సారా నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఎక్సైజ్ నేరాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలను 5 రూట్లుగా విభజించి, ఒక్కక్క దానికి బీట్ సిబ్బందిని నియమించి వారిద్వారా సమాచారం సేకరించడం, దాడులు చేసి కేసులు పెడుతున్నామని తెలిపారు. పాత నేరస్తులందరినీ బైండోవర్ చేసే దిశగా బైండోవర్‌ల మీద స్పెషల్ డ్రైవ్ పెట్టి రోజూ వీలైనంత మందిని బైండోవర్ చేస్తున్నామని ఆయన అన్నారు. ప్రజలు తమకు సహకారం అందించాలని, అక్రమ మద్యం తయారీ, విక్రయాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - తిరువూరు : మండలంలోని కొమిరెడ్డిపల్లి ఎంపియుపి స్కూల్లో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. క్రిస్మస్ పండుగ విశిష్టతను ఏసుక్రీస్తు జనన విషయాలను ఇండిపెండెంట్ తెలుగు బాప్టిస్ట్ చర్చ్ ఫాదర్ సంజీవ్ వివరించారు. ప్రపంచంలోని అధిక దేశాల్లో నిర్వహించే క్రిస్మస్ పండుగకు ఎంతో ప్రాశస్త్యం ఉందని తెలిపారు. ఏసుక్రీస్తు చూపిన బాటలో అందరూ నడవాలని సర్వ మానవళి సుఖశాంతులతో వర్ధిల్లాలని క్రిస్మస్ ఉద్దేశం అన్నారు. పేరెంట్స్ అసోసి యేషన్ అధ్యక్షుడు నాగేశ్వరరావు ఎంపిటిసి సభ్యుడు నామ గోపాలరావు, టీడీపి నాయకులు దొడ్డ లక్ష్మణరావు, ప్రధానోపా ధ్యాయుడు గిరి, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా వారియర్స్‌కు ప్రశంసా పత్రాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మన టిడిపి యాప్‌లో టాప్ పెర్ఫార్మర్‌గా నిలిచిన వత్సవాయి మండలం భీమవరం గ్రామానికి చెందిన షేక్ రెహమాన్, పెనుగంచిప్రోలు మండలం కొనకంచి గ్రామానికి చెందిన మాదల రామకృష్ణ, జగ్గయ్యపేట మండలం బండిపాలెం గ్రామానికి చెందిన నార్నె రాజేష్, జగ్గయ్యపేట మండలం గుండబోయిన పాలెం గ్రామానికి చెందిన గోళ్ళ ఆంజనేయులుకు టిడిపి కేంద్ర కార్యాలయం నుండి వచ్చిన ప్రశంసా పత్రాలను, టిడిపి జెండాలను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) వారికి అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ ముందుగా మన టిడిపి యాప్‌లో టాప్ పెర్ఫార్మర్‌గా నిలిచిన వారికి టిడిపి తరఫున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొఠారు సత్యనారాయణ ప్రసాద్, నలజాల రామారావు పాల్గొన్నారు.



ఎరువుల దుకాణాలు తనిఖీ



ప్రజాశక్తి - తిరువూరు : పట్టణంలో ఎరువులు, పురుగుమందుల దుకాణాలలో గుంటూరు వ్యవసాయ శాఖ రాష్ట్ర కమిషనర్ కార్యాలయ సహాయ సంచాలకులు ఎం.ప్రేమ్ శేఖర్, వ్యవసాయ అధికారి బి.సురేష్ బాబు ఆకస్మికంగా తనిఖీలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా షాపుల్లో రిటైల్ ఔట్లెట్స్‌లో ఎరువుల నిల్వ, ఈ- పోస్‌లో నిల్వలు తనిఖీలు చేసి ఎరువుల అమ్మకాలకు సంబంధించి సోర్స్ సర్టిఫికెట్ ఎరువులు లైసెన్స్‌లో ఇంక్లూడ్ చేయని 6.35 టన్నులకు సంబంధించిన రూ.58, 418 విలువగల ఎరువుల విక్రయాలను పలు దుకాణాల్లో నిలుపుదల చేసినట్లు ఏఓ పి.పద్మ తెలిపారు. బయో స్టిములెంట్స్ డాక్యుమెంట్స్ చూపించలేని 171.2 లీటర్లకు సంబంధించి రూ.5, 51, 916 పురుగు మందు విక్రయాలను కూడా తాత్కాలికంగా నిలుపుదల చేశామన్నారు. వాటికి సంబంధించిన డాక్యుమెంట్లు నాలుగు రోజుల్లో వ్యవసాయ కార్యాలయంలో సమర్పించి విక్రయాలు కొనసాగించుకోవచ్చని చెప్పారు. లేదంటే చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయా డీలర్లను హెచ్చరించినట్లు ఆమె వెల్లడించారు. ఎరువులు అమ్మకాలు జరిపే ప్రతి డీలరు తప్పనిసరిగా ఫిజికల్ స్టాక్స్, ఈ - పోస్ లో స్టాక్ వేరియేషన్ లేకుండా చూసుకోవాలని, ఏ రోజు అమ్మిన స్టాక్ ఆ రోజు కచ్చి తంగా ఈ- పోస్ లో నమోదు చేయాలి అని ఆదేశించారు.

2,300 క్వింటాళ్ల పత్తి కొనుగోలు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో సుమారు 2300 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేసినట్లు నందిగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం నందిగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు ముమ్మరంగా నిర్వహించారు. నందిగామ మండలానికి సంబంధించి గుంటూరు మిల్లులో 25,119 క్వింటాళ్ల పత్తి కొనుగోలు జరిగిందని నందిగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి వెంకటేశ్వరరావు తెలిపారు. పత్తికి క్వింటాకు సిసిఐ మద్దతు ధర 7380కు కొనుగోలు చేసినట్లు జరిగాయి. రైతులు నాణ్యమైన పత్తి తీసుకురావాలని కోరారు.



సిసిఐ బయ్యరు బాల నరసింహ, సంపత్ పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ తనిఖీ

ప్రజాశక్తి - నందిగామ : పురపాలకసంఘ పరిధిలో అన్నా కాంటీన్‌ను నందిగామ మున్సిపల్ కమిషనర్ ఇవి రమణ బాబు గురువారం తనిఖీ చేశారు. అన్నా కాంటీన్‌లో గల ఆహార పదార్థాలను స్వయంగా తనిఖీ చేసి అల్పాహారం చేస్తున్న ప్రజలు, స్కూల్‌కు వెళ్ళు విద్యార్థులను అన్నా క్యాంటీన్‌లో గల ఆహార పదార్థాలు సరిగా ఉన్నదీ లేనిదీ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అన్నా క్యాంటిన్‌లో ఏర్పాటు చేయబడిన అల్పాహారంను తీసుకొని స్కూల్ విద్యార్థులు చాలా సంతృప్తి వ్యక్తం చేశారు.



నందిగామలో అన్న క్యాంటీన్ పరిశీలిస్తున్న కమిషనర్ ఇవి రమణ బాబు

అమరావతి జపం తప్ప ప్రజా సమస్యలు పట్టవా ?

ప్రజాశక్తి - విజయవాడ : ముఖ్యమంత్రి చంద్రబాబుకు అమరావతి జపం తప్ప ప్రజా సమస్యలు ఏమాత్రం పట్టడం లేదని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు విమర్శించారు. అమరావతిలో రూ.24,276 కోట్ల విలువైన పనులకు కేబినెట్ ఆమోదం తెలపడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. పక్కనే కూతవేటు దూరంలో ఉన్న విజయవాడ నగరంలో అనేక సమస్యలతో ప్రజలు అల్లాడుతున్నా.. ఇప్పటివరకు కనీసం రూ.వెయ్యి కోట్లు కేటాయించిన పాపాన పోలేదన్నారు. బుడమేరు వరదల సమయంలో రెండున్నర లక్షల కుటుంబాలు నష్టపోతే.. ఇప్పటివరకు పూర్తిస్థాయిలో ఆదుకోలేకపోయారని ఆరోపించారు. ఓవైపు అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్ట్ అని చెబుతూనే.. మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు వేల కోట్ల రూపాయలు కేటాయించడం విడ్డూరంగా ఉందన్నారు. అవి కూడా చాలవన్నట్లు హడ్కో ద్వారా, కేఎఫ్ డబ్ల్యూ ద్వారా అప్పులు తీసుకురావడం ఏమిటని ప్రశ్నించారు.

వైద్య ఒప్పంద ఉద్యోగులు, కార్మికుల సంఘం 6వ రాష్ట్ర మహాసభ



మాట్లాడుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్రనాథ్

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వ వైద్యారోగ్య శాఖలోని ప్రభుత్వాసుపత్రులు, బోధనా కళాశాలల్లో పని చేస్తున్న ఒప్పంద, పొరుగు సేవల సిబ్బందికి కనీస వేతనం రూ.26 వేలి వ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ వైద్య ఒప్పంద ఉద్యోగులు, కార్మికుల సంఘం (ఏఐటీయూసీ) 6వ రాష్ట్ర మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్థానిక దాసరి భవన్‌లోని మారుతీ కళ్యాణమంటపంలో ఎస్.మునెప్ప అధ్యక్షతన గురువారం ఈ మహాసభ జరిగింది. ఈ మహాసభను ప్రారంభించి రవీంద్రనాథ్ మాట్లాడుతూ మున్సిపల్ శాఖలో మాదిరిగా వైద్యారోగ్య శాఖలో పని చేస్తున్న సిబ్బందిని కూడా ప్రభుత్వ నియంత్రణ కలిగిన ఆప్కోస్ ద్వారా నియమించాలన్నారు. ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకట సుబ్బయ్య, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు చలసాని రామారావు, రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వెలుగూరి రాధాకృష్ణ, విజయవాడ నగర కార్యదర్శి మూలి సాంబశివరావు తదితరులు పాల్గొని మాట్లాడారు. మహాసభ సందర్భంగా ప్రధాన కార్యదర్శి పూదోట ప్రకాష్ కార్యదర్శి నివేదక సమర్పించారు. ముందుగా సంఘం గౌరవాధ్యక్షుడు ఎన్.మనోహర మాణిక్యం సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు. సంఘం వ్యవస్థాపకులు వెల్లంకి సుబ్బారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తొలుత ప్రజానాట్య మండలి రాష్ట్ర కోశాధికారి, ప్రజా గాయకుడు ఆర్.పిచ్చయ్య అభ్యుదయ గీతాలు ఆలపించారు. సభ అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా జె.రాజారెడ్డి (అనంతపురం), కార్యనిర్వాహక అధ్యక్షుడు బుగత అశోక్ (విజయనగరం), ప్రధాన కార్యదర్శిగా పూదోట ప్రకాష్ (విజయవాడ) ఉప ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప (కర్నూలు), కార్యనిర్వాహక కార్యదర్శిగా డి.శ్రీనివాసులు (నంద్యాల), తదితరులను ఎన్నుకున్నారు.



జంగాలపల్లిలో రెవెన్యూ సదస్సు

ప్రజాశక్తి - మైలవరం : భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ డివిజనల్ అధికారి విజయవాడ కావూరి చైతన్య అన్నారు. మండలంలోని జంగాలపల్లిలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలాలకు సంబంధించి తప్పులుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రైతుల నుండి 26 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ బాలకృష్ణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ, దేవాదాయ శాఖ అధికారులు, రైతులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



జాబ్‌మేళా పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

22న ఇబ్రహీంపట్నంలో మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : విహెచ్‌ఎస్ గ్రూప్ ప్రైవేట్ లిమిటెడ్, టిడిపి ఆధ్వర్యంలో మెగాజాబ్ మేళా నిర్వహించనున్నారు. మైలవరం ఎమ్మెల్యే వసంత కష్ణ ప్రసాద్ గురువారం జాబ్ మేళా కరపత్రాన్ని ఆవిష్కరించారు. డిసెంబర్ 22న ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్‌లోని ముత్తవరపు వెంకటేశ్వర స్వర్ణాదేవి కళ్యాణ మండపంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కరపత్రిక ఆవిష్కరణలో టిడిపి నాయకులు బొమ్మసాని సుబ్బారావు, జంపాల సీతారామయ్య, రామినేని రాజా, మొహమ్మద్ నేహా, సిఇఒ కృష్ణ, హెచ్.ఆర్ మేనేజర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎఎంసి చైర్మన్ మృతి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొత్త సాంబశివరావు (79) గురు వారం తెల్లవారు జామున మృతి చెందారు. ఈయనకు భార్య పిల్లలు వున్నారు.



2015 సంవత్సరంలో నందిగామ ఎఎంసి చైర్మన్‌గా సాంబశివరావు పని చేశారు. ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పలువురు టిడిపి నాయకులు సాంబశివరావుకు నివాళు లర్పించారు.

విచ్చలవిడిగా బెల్టుషాపులు



ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం డివిజన్లో కొంతమంది ఎక్సైజ్ సిబ్బంది బెల్టుషాపు నిర్వాహకుల నుంచి కమీషన్ల కోసం హడావుడి చేస్తున్నారనే విమర్శ ఉంది. పలు చోట్ల మద్యం షాపుల వద్ద బేరం కుదరకపోతే దందా చేస్తున్నారనే వాదన వినిపిస్తుంది. నియోజకవర్గంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తూ, క్వార్టర్కు అదనంగా డబ్బు వసూలు చేస్తున్నారు. మద్యం బెల్ట్ షాపులకు రోజుకు రూ.2 వేలు చొప్పున ఇవ్వాల్సిందేనని ఓ ఎక్సైజ్ కానిస్టేబుల్ హుకుం జారీ చేశారని అంటున్నారు. ప్రభుత్వం 20 శాతం కమీషన్ ఇస్తామని చెప్పింది, ప్రస్తుతం 10 శాతం మాత్రమే వస్తోందని, 20 శాతం కమిషన్ 'వస్తే ఇస్తామని షాపుల యజమానులు అంటున్నారని తెలిసింది. ఇంతేకాకుండా బెల్ట్ షాపులకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు రూటులోనే మద్యం షాపునకు ఓ రేటు, బెల్ట్ షాపునకు ఓ రేటు పెట్టి మామూళ్ల వసూలు చేస్తు న్నారనే ఆరోపణలు ఉన్నాయి. మద్యం షాపు యజ మానులు, బెల్ట్ నిర్వాహకులు ఎక్సైజ్ అధికారులు చేసే ఈ దందా మొత్తం భారం మందు బాబుల పైనే పడుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మద్యం ధరలు తగ్గిస్తామని ఎన్నికల సమయంలో ఊదర గొట్టారు. ఇప్పుడేమో మద్యం ధరల తగ్గింపు మాట ఏమో కానీ, బాటిల్పైన అదనంగా వసూలు చేస్తున్న డబ్బులతో మాత్రం పేదల జేబు లకు చిల్లు పడుతోంది.

మద్యం అక్రమ విక్రయాలను చూసిచూడనట్లు వ్యవహరించినందుకు ముడుపుల వసూళ్లకు తెగబడుతున్నారు. బెల్ట్ షాపులకు మద్యం అమ్మే షాపు యజమానులు బెల్టు నిర్వాహకుల నుంచి భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే ఒక్కొక్క మద్యం షాపు నుంచి వేలల్లో వసూలు చేసినట్లు తెలుస్తోంది. నిత్యం తనిఖీల పేరుతో రూ.5 వేలు బెల్టు షాపులు తెరిచిన ప్రతి ఒక్కరి వద్ద వసూలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. తాను చేస్తున్న వసూళ్ల దందా బయట టకు పొక్కకుండా ఉండటానికి సిబ్బంది చేస్తున్న ప్రయత్నాలు అన్నీ ఇన్నీ కావు. గ్రామాల్లో విక్రయాలు జరుపుతున్న వ్యక్తులు బైండోవర్ అయితే వారి వ్యాపారా నికి అడ్డుచెప్పబోమని ఆఫర్ ఇచ్చారని తెలిసింది. ఎక్సైజ్ శాఖలో అధికారి బాధ్యతారాహిత్యంతో మందుబాబుల జేబులకు చిల్లు పడుతుంది.

పరిశ్రమలకు అనుమతులపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర@2047 లక్ష్యాల సాధన దిశగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలకు ప్రాధాన్యమివ్వాలని.. పారిశ్రామిక సత్వర అనుమతుల జారీకి సమన్వయ శాఖల అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.గురువారం కలెక్టరేట్లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా పారిశ్రామిక, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పారిశ్రామిక విధానాల కింద పరిశ్రమలకు ప్రోత్సాహకాలు, పారిశ్రామిక అనుమతులు తదితరాలపై చర్చించారు. ఈ ఏడాది జులై 26 నుంచి డిసెంబర్ 19 వరకు సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా పారిశ్రామిక అనుమతులకు సంబంధించి 151 దరఖాస్తులు స్వీకరించగా, ఇప్పటికే 133 ఆమోదం పొందాయని పరిశ్రమల శాఖ అధికారులు వివరించగా.. మిగిలిన దరఖాస్తులను కూడా నిర్దేశ గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. పారిశ్రామిక అభివృద్ధి విధానం (2015-20), పారిశ్రామిక అభివృద్ధి విధానం (2020-23), పారిశ్రామిక అభివృద్ధి విధానం (2023-27) కింద ఎంఎస్ఎంఈ రంగానికి అందించే ప్రోత్సాహకాలపై గత ఆగస్టు 22న స్క్రూటినీ కమిటీ సమావేశం 48 క్లెయిమ్లకు రూ. 2.21 కోట్లు, అదేవిధంగా డిసెంబర్ 18న జరిగిన స్క్రూటినీ కమిటీ సమావేశం 31 క్లెయిమ్లకు రూ. 3.82 కోట్లు మేర ప్రతిపాదనలు పంపగా.. వీటిపై తాజాగా చర్చించి డీఐఈపీసీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేగవంతమైన పారిశ్రామిక వృద్ధి లక్ష్యంగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాల్సిన అవసరముం దన్నారు. పీఎంఈజీపీ వంటి పథకాలను సద్వినియోగం చేసుకుంటూ యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా చేయిపట్టి నడిపించాలన్నారు. నైపుణ్యాభివృద్ధి, పోటీతత్వం పెంపు తదితరాలకు సమగ్ర ప్రణాళికల రూపకల్పనకు వీలుకల్పించే ఎంఎస్ఎంఈ సర్వేను త్వరితగతిన పూర్తిచేసేందుకు చొరవచూపాలన్నారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి బి.సాంబయ్య, ఎల్డీఎం కె.ప్రియాంక, డీపీవో పి.లావణ్య కుమారి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కె.బాబ్జి, పీసీబీ ఈఈ శ్రీనివాసరావు, ఫ్యాప్సియా ప్రతినిధి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ



ప్రజాశక్తి-విజయవాడ : పెనుగొండ లక్ష్మీనారాయణకు కేంద్ర సాహిత్య అవార్డు రావడం ఒక కలికితురాయి అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ పేర్కొన్నారు. విశాలాంధ్ర విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో గురువారం విజయవాడ చంద్రం బిల్డింగ్స్లో విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ ప్రచురించిన 'దీపిక' రచనకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును కైవసం చేసుకున్న పెనుగొండ లక్ష్మీనారాయణ అభినందన సభ జరిగింది. ఈ సభకు విశాలాంధ్ర విజ్ఞాన సమితి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రామకృష్ణ మాట్లాడుతూ దేశంలో లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం లౌకిక, ప్రజాస్వామ్య వాదులు, కమ్యూనిస్టులు, సమైక్యవాదులు సమిష్టిగా ఉద్యమించాల్సిన అవసరముందని అన్నారు. ప్రస్తుతం దేశంలో నెలకొన్న ప్రజా వ్యతిరేక విధానాలపై రాజ్యాంగ పరిరక్షణకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలన్నారు. ప్రస్తుతం దేశంలో రాజ్యాంగానికి, లౌకిక వాదానికి విరుద్ధంగా పాలన కొనసాగుతోందని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ను అగౌరవ పరిచేలా కేంద్ర హోంమంత్రి అమిత్షా వ్యాఖ్యలు చేశారన్నారు. ఈ తరుణంలో కవులు, రచయితలు, సాహిత్యవేత్తలు మరింత బాధ్యతతో మెలగాలని సూచించారు. దేశంలో నెలకొన్న పరిస్థితులతో అందరిలోనూ ఆందోళన నెలకొందన్నారు. నేడు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుతో పెనుగొండ ఖ్యాతి మరింత పెరిగిందని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన జల్లి విల్సన్ మాట్లాడుతూ, పెనుగొండ కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును కైవసం చేసుకోవడం అభినందనీయమన్నారు. అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరి శివప్రసాద్, విరసం రాష్ట్ర అధ్యక్షులు అరసవెల్లి కృష్ణ కేంద్ర సాహిత్య అకాడమీ యువపురస్కార గ్రహీత షరీఫ్, కమ్యూనిజం పత్రిక సంపాదకులు చలసాని వెంకట రామారావు, ప్రముఖ కవి బండ్ల మాధవరావు, అధికార భాషా సంఘం సభ్యులు డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కిశోరి వికాసం ద్వారా బాలికలకు ఉజ్వల భవిష్యత్తు : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ : కిశోరి వికాసం ద్వారా బాలికలకు ఉజ్వల భవిష్యత్తును అందించడంలో సమిష్టి కృషి అవసరమని విద్య, మానసిక ఆరోగ్యం, ఋతు పరిశుభ్రత, పోషకాహారం, అక్రమ రవాణా, పోక్సో చట్టం, ఆత్మ రక్షణ, యోగా, జీవనోపాధి వంటి అంశాలపై బాలికలలో పూర్తిఅవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ, మహిళ శిశు సంక్షేమ శాఖ, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు విద్యార్థినీలతో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలికల భవిష్యత్తును మెరుగు పరచడానికి కిషోరీ వికాసం ఒక మంచి అవకాశమన్నారు. బాలికలు పూర్తి స్థాయిలో సామర్థ్యాన్ని పెంచుకునేందుకు కిశోరి వికాసం దోహదపడాలని మనస్తత్వవేత్తల సహకారంతో బాలికలు మానసిక ఆరోగ్యంగా ఉండేలా కృషి చేయాలని యోగా వలన కలిగే మానసిక ప్రయోజన గురించి వివరించి ప్రతిరోజూ యోగాసనాలు, మెడిటేషన్ చేసే విధంగా బాలికలను చైతన్యవంతులను చేయాలన్నారు. సోషల్ మీడియా వేదికగా కిశోరి వికాస కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించాలని కిశోరి వికాసంపై లఘు చిత్రాల ప్రదర్శన, వర్క్ షాపులు, చర్చా గోష్ట్ లు నిర్వహించి ప్రతి బాలిక కిశోరి వికాసం వైపు అడుగులు వేసేలా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. 11 నుండి 18 ఏళ్ల బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రత, ఆర్థిక స్వావలంబను మెరుగుపరచడం కార్యక్రమం లక్ష్యమన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకునేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడిం చారు. బాలికల్లో ధైర్యాన్ని పెంపొందించే ఆత్మరక్షణ శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం, డిజిటల్ భద్రత, సైబర్ క్రైమ్, ఆన్లైన్ వేదికలపై జాగ్రత్తగా ఉండేలా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

రైల్వేస్టేషన్లో మాక్డ్రిల్



ప్రజాశక్తి-విజయవాడ : ఏదైనా విపత్కర పరిస్థితులలో, ప్రమాదాలు జరిగిన సమయాలలో, ప్రముఖుల పర్యటనలో వారి భద్రత పరంగా, ఉగ్రవాదుల దాడుల సమయంలోఏదైనా అత్య వసర పరిస్థితులలో అధికారులు సిబ్బంది, ప్రజలు ఏవిధంగా ప్రతి స్పందించాలి అనే విషయంపై స్పష్టమైన అవగాహన కోసం ముఖ్య ప్రదేశాలలో మాక్ డ్రిల్ నిర్వహిస్తుంటారు. ఈ నేపధ్యంలో ఉగ్రవాదుల దాడుల సమయంలో, ప్రముఖుల పర్య టనలో వారి భద్రత పరంగా ఏమైనా అనుకోని సంఘ టనలు జరిగిన సమయంలో ప్రజలను, ప్రముఖులను సురక్షితంగా బయటకు తీసుకువచ్చేందుకు అధికారులు, సిబ్బంది, ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై గురువారం ఆక్టోపస్ ఎస్.టి.ఆర్.జిల్లా పోలీస్ విభా గాలు లా అండ్ ఆర్డర్,ట్రాఫిక్, సి.ఎస్. డబ్ల్యూ, బి.డి.టీం, ఫైర్, మెడికల్, ఆర్.పి.ఎఫ్. బందాలతో విజయవాడ రైల్వే స్టేషన్ 6 వ ప్లాట్ ఫాం పై అత్యవసర సమయంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై మాక్ డ్రిల్ నిర్వహించారు. సి.ఎస్.డబ్ల్యూ డి.సి.పి. ఎస్.వి.డి. ప్రసాద్, ఆక్టోపస్ అడిషనల్ ఎస్.పి. రాజారెడ్డి, డి.ఎస్. పి. బి.కృష్ణా , నార్త్ ఏ.సి.పి. స్రవంతి రాయ్ , ఆక్టోపస్ ఇన్స్పెక్టర్లు రవిబాబు , వెంకటేశ్వర రావు, ఎస్.ఎన్.పురం ఇన్స్పెక్టర్ బాల రాజాజీ పాల్గొన్నారు.

సెమీక్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-కంచికచర్ల : క్రిస్మస్ పర్వదినాన్ని పురస్క రించుకొని కంచికచర్ల పోలీస్ స్టేషన్లో పోలీసులు ఆధ్వ ర్యంలో అత్యంత ఘనంగా సెమి క్రిస్మస్ వేడు కలను నిర్వహించారు. కంచిక చర్ల ఎస్సై బి. రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ క్రిస్మస్ వేడుకలకు నందిగామ ఏసిపి తిలక్, కంచికచర్ల ఆర్సిఎం విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ పేరం దత్తు హాజర య్యారు. ఈ సందర్భంగా నందిగామ ఏసిపి తిలక్ మాట్లాడారు. కంచికచర్ల విచారణ గురువులు ఫాదర్ దత్తు, కంచికచర్ల పోలీస్ సిబ్బంది కంచికచర్ల విచారణ సంఘ పెద్దలు పాల్గొన్నారు.

సిమెంట్ రహదారులు పరిశీలన

ప్రజాశక్తి-కోడూరు : గ్రామాలలో ముఖ్యంగా రహదారులు నిర్మించి తాగునీరు, విద్య వైద్యం అందించి ప్రజల కనీస అవసరాలు తీర్చే దిశగా కూటమి ప్రభుత్వం పటిష్ఠంగా పనిచేస్తుందని కోడూరు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మర్రే గంగయ్య అన్నారు. గురువారం కోడూరు మండల పరిధిలోని హరిపురం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మిస్తున్న సిమెంట్ రహదారులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కోట రాంబాబు, పూతబోయిన సీతారత్నసాయిబాబు, కాగిత రామారావు పాల్గొన్నారు.

వీఆర్ఓల సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల వీఆర్వోల సంఘం అధ్యక్షులుగా శాయన మహా మహంకాళి ప్రకాష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద గురువారం వీఆర్వోల సంఘ నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. అధ్యక్షునిగా ప్రకాష్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ఉపాధ్యక్షుడిగా గొర్ల వేణుగోపాలస్వామి, కార్యదర్శిగా గురజా నరసింహారావు, జాయింట్ సెక్రెటరీగా బలే నాగరాజు, కోశాధికారులు సనక భాస్కరరావు, వివిన్ మల్లికార్జున రావు, గౌరవాధ్య క్షులుగా కొమరవోలు వెంకటేశ్వరరావు, పురిటిపాటి రవి శరత్ కుమార్, కమిటీ సభ్యులు ఎస్ వసుంధర, లక్ష్మయ్య, సూర్యనారాయణ, జయ సూర్యలు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. వీరికి పలువురు అధికారులు అభినందనలు తెలిపారు.

23న సెమీ క్రిస్మస్ వేడుకలకు సిఎం హాజరు

ప్రజాశక్తి-విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వం తరపున విజయవాడలో ఈ నెల 23న సెమి క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు ముఖ్య అతిధిగా హాజరు కానున్నారని చర్చ్ ఫాదర్లు, మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. సెమి క్రిస్మస్ వేడుకలకు వేదికైన నగరంలోని 'ఎం' కన్వెన్షన్ ను గురువారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త వెంకటేష్, మైనార్టీ సంక్షేమ శాఖ కమీషనర్, సిహెచ్. శ్రీధర్, క్రిస్టియన్ కార్పొరేషన్ ఎండి రాజశేఖర్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని "ఎం" కన్వెన్షన్ లో ఈ నెల 23వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరయ్యే సెమి క్రిస్మస్ వేడుకలను విజయవంతం చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ జిల్లాతో పాటు రాష్ట్రము లోని అన్ని జిల్లాలకు చెందిన క్రైస్తవ మత పెద్దలు, వివిధ చర్చిలకు చెందిన ఫాదర్లు, క్రైస్తవ సంఘాల నాయకులు వేడుకలకు హాజరుకానున్నారన్నారు. ఆర్ సీ యం, సిఎస్ఐ, బాప్టిస్ట్, బిషప్ లూథరన్, ఇండిపెండెంట్ చర్చిఫాదర్స్, క్రైస్తవ విశ్వాసులతో వైభవంగా నిర్వహించనున్న సెమి క్రిస్మస్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొని సామూహిక క్యాండిల్ లైట్ సర్వీస్ ను నిర్వహించి క్రిస్మస్ కేక్ ను కట్ చేసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తారన్నారు. సాధ్యమైనంతమేరకు చర్చి ఫాదర్లు, మత పెద్దలు డ్రెస్ కోడ్ ను పాటించి వేడుకలకు హాజరయ్యేలా చూడాలన్నారు. వేడుకల ప్రాంగణంలో క్రిస్మస్ ట్రీస్లు, స్టార్స్ తో అందంగా ఆకర్షణీయంగా అలంకరించాలన్నారు. ముఖ్యమంత్రితో పాటు సెమి క్రిస్మస్ కార్యక్రమంలో పాల్గొనే రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులకు ప్రోటోకాల్ ప్రకారం సిట్టింగ్ ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.

మహిళల్లో కంటి వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పురుషులలో కంటే స్త్రీలలో 50 శాతం నుండి 60 శాతం వరకు అనేక రకాల కంటి వ్యాధు లకు గురవుతున్నారని, వారిలో చాలామంది జీవ సంబంధమైన, హార్మోన్ల కారణంగా ప్రభావిత మవుతారని ఎల్‌విపిఇఐ వైద్యులు డాక్టర్ సౌజన్య తెలిపారు. గురువారం విజయవాడలోని కోడే వెంకటాద్రి చౌదరి క్యాంపస్‌లోని ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో ఆ ఇనిస్టిట్యూట్ కన్సల్టెంట్ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ వి.సౌజన్య మహిళలను ప్రభావితం చేసే ప్రధాన



కంటి లోపాల పట్ల అవగాహన కల్పించారు. ముందస్తుగా గుర్తించడం, చికిత్స చేయడం ఈ కారణాలు అవగాహన చేసుకోవడం చాలా అవసరం అన్నారు. డ్రై ఐ సిండ్రోమ్, గ్లాకోమా, శుక్లాలు, డయాబెటిక్ రెటినోపతి, వయస్సు సంబంధిత మచ్చల క్షీణత, ఆటో ఇమ్యూన్ డిజార్డర్స్, రెటీనా వెయిన్ అక్లూజన్, ఇడియోపతిక్ ఇంట్రాక్రానియల్ హైపర్షన్ తరహా కంటి వ్యాధులు మహిళలు ఎక్కువవుతున్నాయన్నారు. క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయడం, ఆరోగ్యకరమైన జీవన శైలిని నిర్వహించడం, యూవీ-రక్షిత సన్ గ్లాసెస్ ధరించడం, మధుమేహం రక్తపోటు వంటి పరిస్థితులను అదుపులో ఉంచడం ద్వారా మహిళలు కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని డాక్టర్ సౌజన్య తెలిపారు.

ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలి : శివారెడ్డి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి చెల్లించాల్సిన బకాయిల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళామని ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల మీద దష్టి సారిస్తుంది అన్న ఆశాభవాన్ని వ్యక్తం చేస్తున్నామని ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షుడు కెవీ. శివారెడ్డి అన్నారు. ఎపి ఎన్జీవో అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం ఏపీ ఎన్జీవో హోమ్‌లో జిల్లా అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు కెవీ శివారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల పాటు ఉద్యోగులకు రావలిసిన పెండింగు బకాయిలైన ఆరు విడతల కరువు భత్యం, పీఆర్సీ ఎరియర్స్ ను చెల్లించాలని ఎన్నిసార్లు రాష్ట్ర ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లిన ఫలితంలేదన్నారు. కనీసం ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చించి సమస్యను పరిష్కరించాలన్న ఆలోచన కూడా చేయని పరిస్థితులు ఉండేదికాదన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.పురుషోత్తమ నాయుడు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర సంఘం కృషి చేస్తోందన్నారు. జిల్లా అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఉద్యోగుల సమస్యలపై పోరాటాలు చేయవలసిన పరిస్థితి ఉండేదన్నారు. ఈ నెలాఖరుకు ఖాళీ కానునున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి ఎ.విద్యాసాగర్‌ని ఎన్నుకోవాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. సమావేశంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట కోశాధికారి రంగారావు.జిల్లా కార్యదర్శి డి.సత్యనారాయణ రెడ్డి, సహాధ్యక్షులు పి.రమేష్, కోశాధికారి బి. సతీష్ కుమార్, కార్యవర్గ సభ్యులు ఎం. రాజుబాబు, డి.విశ్వనాథ్, ఈసీ మెంబర్లు పాల్గొన్నారు.



ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షుడు కెవీ. శివారెడ్డి

మలబార్‌లో ప్రారంభమైన 'మైన్' డైమండ్ షో

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతి పెద్ద జ్యూవెలర్ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్ డైమండ్స్ తమ విజయవాడ షోరూంలో 'మైన్ డైమండ్స్'షోని గురువారం ప్రముఖ వైద్యులు డాక్టర్ కీర్తి చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కీర్తి చౌదరి మాట్లాడుతూ మలబార్ గోల్డ్ అండ్డై మండ్స్ అతి వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యూవెలరీ బ్రాండ్ అన్నారు. ఈ సంస్థ తమ విజయవాడ షోరూంలో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం షోరూం కస్టమర్లు శశికళా, సిహెచ్.భవాని మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూంలో జ్యూవెలరీ తీసుకుంటున్నామని నాణ్యత అంతర్జాతీయ ప్రమాణాలకు అణుగుణంగా ఉంటాయన్నారు. అనంతరం షోరూం హెడ్ అర్జున్ మాట్లాడుతూ ఈ డైమండ్ షోలో రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నారని తెలిపారు. మీకు నచ్చి సొంతం చేసుకొనేలా కేవలం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ విజయవాడ షోరూంలో 19 డిసెంబర్ నుండి 24 డిసెంబర్ 2024 వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుందని తెలిపారు. మలబార్ షోరూం మార్కెటింగ్ మేనేజర్ కాశీమ్ మాట్లాడుతూ ఈ డైమండ్ షోలో భాగంగా,



వజ్రాభరణాల కొనుగోలుపై వజ్రాల విలువలో 25 శాతం వరకు తగ్గింపు పొందండి సొంత వజ్రాభరణాల ఎక్స్‌చేంజిపై 100శాతం విలువను పొందండి ఈ ఆఫర్లు 2025 జనవరి 12 వరకు మాత్రమే ఉంటాయన్నారు. వినియోగదారులు కొనుగోలు చేయాలనుకున్న బంగారం విలువలో 10 శాతం ముందుగా చెల్లించి అడ్వాన్స్ బుకింగ్ సదుపాయాన్ని పొందవచ్చన్నారు. తద్వారా భవిష్యత్తులో పెరిగే బంగారం ధరల నుండి లబ్ధి పొందవచ్చని తెలిపారు. ఈ ఆఫరు ద్వారా నగలు కొనుగోలు చేసిన వారు, బుక్ చేసిన రోజు ధర లేదా కొనుగోలు చేసిన రోజు ధర, ఏ ధర తక్కువ ఉంటే ఆ ధర చెల్లించే సదవకాశం ఉందని తెలిపారు.

ప్రమాద భరితంగా పులివాగు వంతెన

రెయిలింగ్ పూర్తిగా ధ్వంసం

ప్రజాశక్తి - జి.కొండూరు : జి.కొండూరు గ్రామ నడి బొడ్డున ఉన్న పులివాగు వంతెన రెయిలింగ్ పూర్తిగా ధ్వంసమైంది. నిత్యం ఈ వంతెనపై ద్విచక్ర వాహనాలు, ఆటోలు ప్రజలు నడక సాగిస్తుంటారు. విజయవాడ నుండి భద్రాచలం చత్తీస్‌ఘడ్ వైపు నిత్యం బస్సులు ఇదే వంతెన మీదగా రాకపోకలు సాగుతాయి. దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ వంతెనపై ఉన్న రెయిలింగ్ ఇటీవల వరదల దాటికి కొట్టుకుపోయింది. కాలినడకన వెళ్లేవారు ద్విచక్ర వాహనదారులు ఈ వంతెనపై ప్రయాణం చేయాలంటే భయపడుతున్నారు. వంతెనకు ఇరువైపులా ఏర్పాటుచేసిన ఐరన్ రెయిలింగ్ ఓవైపు సగానికి పైగా లేదు. మరోవైపు ఒంపుతో రోడ్డుపైకి ప్రమాదం భరితంగా ఉంది. రాత్రి సమయంలో ద్విచక్ర వాహనదారులు ఎదురుగా వస్తున్న వాహనాల లైట్ల కాంతికి ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు పాదాచారులు ప్రమాదాల బారిన పడకుండా తప్పుకునే అవకాశం లేదు.





కాబట్టి ఇప్పటికైనా రోడ్లు భవనాల శాఖ అధికారులు పులివాగు వంతెనపై రెయిలింగ్ ఏర్పాటు చేయవలసిందిగా వాహనాదరులు, ప్రజలు కోరుతున్నారు.

వెంటనే వంతెనపై రెయిలింగ్ ఏర్పాటు చేయాలి
పంది సాంబశివరావు : సిపిఎం నాయకులు



వంతెనపై రాకపోకలకు పాదాచారులకు చాలా ఇబ్బందికరంగా ఉంది. ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు వంతెనపై నడిచి వెళ్లేవారు తప్పుకోవడానికి కూడా అవకాశం లేదు. రెయిలింగ్ లేకపోవడం వల్ల కాలుజారి వాగులో పడే అవకాశాలు కూడా ఉన్నాయి. వెంటనే అధికారులు రెయిలింగ్ ఏర్పాటు చేయాలి.

ప్రాజెక్టు ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో టెక్నికల్, కల్చరల్ ఫెస్ట్ అసిస్ట్ ఆహ్వాన్ 2 కె 24ను మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు సెక్రటరీ కరెస్పాండెంట్ కె.రామ మోహనరావు తెలిపారు. రామమోహనరావు మాట్లాడుతూ మొదటి రోజు విద్యార్థులకు సాంకేతిక అంశాలపై పేపర్ ప్రెజెంటేషన్స్‌తో పాటు, టెక్నికల్ క్విజ్, టెక్నికల్ సెమినార్స్ పోటీలు నిర్వహించారు. మొదటి రెండు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు కళాశాల తరుపున నగదు బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలు కూడా అందజేశారు. రెండో రోజు ప్రాజెక్టు ఎగ్జిబిషన్‌లో భాగంగా ఈసిఈ, సి ఎస్ సి, ఈ ఈ ఈ, మెకానికల్, సివిల్ విద్యార్థులు పలు సాంకేతిక అంశాలైన యాప్ డెవలప్మెంట్, రోబోటిక్స్, హార్డ్ వేర్ నమూనాలను, ప్రాజెక్ట్ మోడల్స్‌ను ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శశిధర్ మాట్లాడుతూ స్టూడెంట్ యాక్టివిటీ క్లబ్స్ ద్వారా విద్యార్థులు వివిధ రకాల స్టాల్స్ కుడా ఏర్పాటు చేశారని, ఇటువంటి కార్యక్రమాల ద్వారా టీం కోఆర్డినేషన్, మేనేజ్‌మెంట్ స్కిల్స్ పెంపొందించుకోవచ్చని తెలిపారు. ఒక మంచి ఇంజనీర్‌గా రూపుదిద్దుకోవాలంటే విద్యార్థులకు క్రమ శిక్షణతో పాటు, స్వయం నియంత్రణ, నూతన సాంకేతిక అంశాలపై పట్టు ఉండాలని తెలిపారు. మూడో రోజు కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో టెక్నికల్ సెమినార్‌లో ఈసీఈ విభాగంలో ఎం.గోకుల్ సిఎస్‌సి విభాగంలో షేక్ ఆస్మా,


విద్యార్థులు రూపొందించిన వస్తువులు చూస్తున్న దృశ్యం

ఈఈఈలో కె.ధనుషా, ఎన్.శృతి అహల్య, మెకానికల్లో టి. కొండల రావు మొదటి స్థానాన్ని గెలుచు కొన్నారు. ప్రాజెక్ట్ ఎక్స్‌పోలో సిఎస్ఈ విద్యార్థులు రూపొందించిన ఇమేజ్ సానిక్స్, ఈసీఈ విద్యార్థులు రూపొందించిన ఆటోమేటిక్ వాటరింగ్ సిస్టం, మెకానిక్ విద్యార్థులు రూపొందించిన ఈఎంజి కంట్రోల్ అఫ్ రోబోటిక్ ఆర్మ్, ఈఈఈ విద్యార్థులు రూపొందించిన ఐ ఆర్ రిమోట్ కంట్రోల్ స్విచ్, సివిల్ విద్యార్థులు రూపొందించిన వాటర్ అబ్జార్ష్న్ రోడ్స్ మొదలగు మోడల్స్ మొదటి స్థానం కైవసం చేసుకున్నాయి. వీరందరికి కళాశాల తరుపున మొమెంటోలు, ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి.చిరంజీవి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ ఎం. శ్రీదేవి, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

52వ డివిజన్‌లో కార్పొరేటర్ ఉమ్మడి చంటి పర్యటన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక సమస్యల పరిష్కార వేదిక శుభోదయం కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) 52వ డివిజన్ పరిధిలోని 163వ సచివాలయం యాదవ కళ్యాణ మండపం, వినాయకుని గుడి సందు, మూడుకొట్ల సందు, రమేష్ హాస్పటల్ సందుల్లో పర్యటించారు. స్థానిక ప్రజలు లేవనెత్తిన తాగునీరు, వీధిదీపాలు, పారిశుధ్యం, కుక్కల బెడద వంటి సమస్యలను తెలుసుకొని వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది శానిటేషన్ , ఎమినిటీస్, టౌన్ ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

ఫిజిక్స్ వాలా భాగస్వామ్యంలో ఇన్నోవేషన్ గ్లోబల్ కార్యక్రమం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఇంటర్నేషనల్, ఎడ్‌టెక్ కంపెనీ ఫిజిక్స్ వాలా (పిడబ్ల్యూ) సంయుక్తంగా ఇన్నోవేషన్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ (బిగ్) అని పిలిచే ఒక కార్యక్రమాన్ని ప్రారంభించాయని సంస్థ ప్రతినిధి ఎం.కుమార్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. గ్లోబల్ ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చే దృక్పథాన్ని సాకారం చేసే దిశలో ఒక అడుగును సూచిస్తుందని తెలిపారు.. శ్రామిక శక్తి డిమాండ్లతో విద్యను అనుసంధానం చేస్తూ సాంకేతికత ఆధారిత అభ్యాస మార్గాల ద్వారా తగ్గించడంపై భారత్ ఇన్నోవేషన్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ దృష్టి సారిస్తుందని తెలిపారు. ప్రారంభ దశలోనే పరిశ్రమకు సంబంధించిన కెరీర్‌లకు విద్యార్థులను సిద్ధం చేయాలనే లక్ష్యంతో, భారత్ ఇన్నోవేషన్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ పాఠశాలల్లో 11, 12 తరగతుల నుంచి నైపుణ్య శిక్షణను లాంఛనప్రాయంగా ప్రారంభించి విభిన్న స్థాయి విద్యర్థులను లక్ష్యంగా చేసుకుంటుందని తెలిపారు.

ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి - నందిగామ : నందిగాను పురపాలక సంఘం కమీషనర్ ఇవి రమణ బాబు గురువారం నందిగామ 5,13వ వార్డ్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పట్టణంలో పారిశుధ్య నిర్వహణ తనిఖీ చేశారు. 5వ వార్డు, 13వ వార్డుల్లో కూడా తనిఖీ చేశారు. వార్డుల్లో శానిటేషన్ సరిగా నిర్వహించాలని ఆదేశించారు. పాత బస్టాండ్ ఏరియా, శివాలయంలో శానిటేషన్‌ను పర్యవేక్షించారు. నందిగామ శాసన సభ్యులు తంగిరాల సౌమ్య ఏరియాలో ప్రతి రోజు ప్రత్యేక శానిటేషన్ నిర్వహించాలని, సచివాలయ వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ సెక్రేటరీస్ వారిని ఆదేశించారు. నందిగామ పట్టణ గాంధీ సెంటర్‌లో ప్రధాన రహదారి పైపు లైను లీకేజి గురైనందున సత్వరమే పైపులైనుకు మరమ్మతులు చేయించాలని, ప్రజలకు మంచి నీటి సరఫరాకు అంతరాయం కలుగకుండా ఉండుటకు యుద్ధప్రాతిపాదికన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఫణి శ్రీనివాసరావు, ఇన్‌ఛార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ టి.గురునాధం, సచివాలయ వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు, వార్డు ఎమినిటీస్ సెక్రటరీస్ వారలు పాల్గొన్నారు.